

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 28, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు


# గణపతి ఆచూకీ తెలిసేనా

**5 దశాబ్దాల పైననే అజ్ఞాతంలో**
**మావోయిస్టు పార్టీలో అంచలంచలుగా ఎదిగిన గణపతి**
**ఇతర దేశాలలో విశ్రాంతి**
**సమాచారాన్ని సేకరిస్తున్న పోలీసులు**

2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: మావోయిస్టు అగ్రనేత 50 సంవత్సరాల క్రితం మావోయిస్టు పార్టీలో చేరి అంచలంచలుగా ఎదిగి ఎనిమిది సంవత్సరాల క్రితమే పార్టీ నుండి లొంగిపోకుండా ఇతర దేశాలలో తలదాచుకున్న అగ్ర నేత కోసం పోలీసులు సమాచారం సేకరిస్తున్నారు.





## అంబుజ్‌ముడ్ అభయారణ్యం ప్రజా కోర్టు నుండి.. రాష్ట్ర ప్రజల సచివాలయం వరకు..

16లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: నాటి సమకాలిన ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా అప్పటి భూస్వాములు, పెత్తందారుల అరచకాలకు, శ్రమదోపిడికి ఎదురుతిరిగిన ప్రతి వ్యక్తి ఒక ఉద్యమకారునిగా ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకుని 70ఏళ్ల క్రితం జరిగిన నక్సల్‌బరిలో పోరాటాలను స్పూర్తిగా తీసుకుని 50ఏళ్ల నాటి సిరిసిల్ల, జగిత్యాల దండయాత్రలకు శంఖరావం ఊది అప్పుడు విద్యార్థిలోకాన్ని రాడికల్ స్టూడెంట్ యూనియన్ (ఆర్ఎస్‌యు), రైతు కూలీ సంఘాలు (ఆర్‌వైఎల్), పీపుల్స్‌వార్ పార్టీ దాని అనుబంధ సంఘాల పేరున ఎన్నో ప్రజాసంఘాలు ఏర్పాటు చేసి భూమి కోసం, భుక్తికోసం అణగారిన ప్రజల విముక్తి కోసం ప్రత్యేక్ష, పరోక్ష ప్రజా పోరాటాలు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమంతర ప్రభుత్వాలను 16రాష్ట్రాల పరిధిలోని 200పై చిలుకు జిల్లాలలో మావోయిస్టు ఉద్యమాలను ఉధృతలూగించి 2001నుండి 2014 వరకు మావోయిస్టు పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తమవంతుగా ప్రత్యేక్ష, పరోక్ష మద్దతునిచ్చి మావోయిస్టు అప్పుడు ముందుకుసాగించింది.

# ఈ చరిత్ర.. ఏ సిరాతో.. ?



## కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిందేమిటి...?

# కూల్చివేతలు తప్ప

**రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలే కూల్చేస్తారు..కాంగ్రెస్ కు ఓట్లేసి ప్రజలు పొరపాటు చేశారు.. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

2లో

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 4 కోట్ల ఇండ్లు నిర్మించిందనీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.మోదీ పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇచ్చే విషయంలో పోటీ పడుతుంటే... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లను కూల్చే విషయంలో పోటీ పడుతోందనీ ఆరోపించారు.నానా కష్టాలు పేదలు అప్పోసప్పో చేసి బతకడానికి ఇండ్లు కట్టుకుంటే వాటిని కూల్చడం దుర్మార్గమని మండిపడ్డారు.

## "వార్త " కు స్పందన : మెట్‌పల్లి వేములవాడ

# బస్సు రూటు ప్రారంభించండి

2లో

# కుంగిపోయిన ఎస్సారెస్పీ బ్రిడ్జి



2లో

**నిర్లక్ష్యపు నీడలో ఇరిగేషన్ అధికారులు**

**నిలిచిన రాకపోకలు పట్టించుకోని అధికారులు**

**ఇబ్బంది పడుతున్న గ్రామస్తుల ప్రజలు**

చొప్పదండి ప్రభాతవార్త: నీటిపారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యపు నీడలో విధులను నిర్వర్తిస్తున్నారు అని చెప్పడానికి ఈ సంఘటన నిదర్శనంగా చెప్పుకోవచ్చు నెల నెల జీతాలు తీసుకునే అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు చొప్పదండి మండల పరిధిలోని భూపాలపట్నం వెదురుగట్ట గ్రామాల మధ్య డి86 బ్రిడ్జి కుంగిపోయి ప్రమాద భరితంగా మారి రాకపోకలు గత మూడు రోజులుగా పూర్తిస్థాయిలో నిలిచిపోయాయి వెదురుగట్ట గ్రామం నుండి ప్రజలు నిత్యము పనుల కోసము చొప్పదండి మండల కేంద్రంతో పాటు జూలపల్లి నుండి పెద్దపల్లి వరకు ప్రయాణాలను చేస్తూ ఉంటారు

# గణపతి ఆచూకీ తెలిసేనా

### 5 దశాబ్దాల పైననే అజ్ఞాతంలో
### మావోయిస్టు పార్టీలో అంచలంచలుగా ఎదిగిన గణపతి
### ఇతర దేశాలలో విశ్రాంతి సమాచారాన్ని సేకరిస్తున్న పోలీసులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** మావోయిస్టు అగ్రనేత 50 సంవత్సరాల క్రితం మావోయిస్టు పార్టీలో చేరి అంచలంచలుగా ఎదిగి ఎనిమిది సంవత్సరాల క్రితమే పార్టీ నుండి లొంగిపోకుండా ఇతర దేశాలలో తలదాచుకున్న అగ్ర నేత కోసం పోలీసులు సమాచారం సేకరిస్తున్నారు. ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి నక్సలైజానికి ఆకర్షితులై 1975 సంవత్సరంలోని ఉపాధ్యాయ ఉద్యోగం చేస్తూ మావోయిస్టు పార్టీలో చేరి మాస్టర్ మైండ్ తో మావోయిస్టు పార్టీని అనేక ప్రాంతాలతో విస్తృతంగా బలోపేతం చేసి మాస్టర్ మైండ్ వ్యక్తిగా పార్టీలో పేరు తెచ్చుకున్నాను. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన ముప్పాల గోపాలరావు శేషమ్మ లకు ఇద్దరు బిడ్డలు , ముగ్గురు కుమారులు కాగా నాలుగో వ్యక్తి ముప్పాల లక్ష్మణరావు, అలియాస్ గణపతి కరీంనగర్లో డిగ్రీ పూర్తి చేసి డీఎస్సీ రాయగ టీచర్ ఉద్యోగం వచ్చింది మొదట టీచర్ ఉద్యోగం ఎలగందుల గ్రామంలోలో విధులు స్తూ అనంతరం ఎలిగేడు తర్వాత రుద్రంగిలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న సమయంలో బిఎడ్ ట్రైనింగ్ చేయడానికి అవకాశం వచ్చింది. సాయుధ పోరాటం , జగిత్యాల జైత్ర యాత్రలో పాల్గొని, జైత్ర యాత్రలో కీలకంగా పాలు పంచుకొని బడుగు బలహీన వర్గ సంక్షేమం కోసం సమయం వచ్చినప్పుడు వివిధ సమావేశాల్లో పాల్గొంటుండేవాడు. బీ ఎడ్ ట్రైనింగ్ చేస్తున్న సమయంలో 1975 సంవత్సరంలో నక్సలిజానికి ఆకర్షితులై అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. అప్పటి నుండి ఇప్పటివరకు సొంత ఊరికి రాలేదు. టీచర్ గా పనిచేస్తున్న సమయంలో విజయ ను వివాహమాడాడు ఒక కొడుకు ఒక బిడ్డ జన్మించింది. కుటుంబ సభ్యులను తన ఉద్యోగం చేస్తున్న ప్రాంతంలోని వదిలిపెట్టి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అప్పటినుండి ఇప్పటివరకు ఎ లాంటి సమాచారం లేకుండానే పార్టీలో క్రియాశీల పాత్ర పోషిస్తూ అంచెలంచెలుగా ఎదిగి తనదైన ముద్ర వేసుకున్నాడు. పార్టీలో కేంద్ర కమిటీ కార్యదర్శిగా, అనేక పదవుల లో పనిచేసి ఇప్పుడు కేంద్ర కమిటీ సభ్యునిగా పార్టీ బలోపేతానికి తన మాస్టర్ మైండ్ ను ఉపయోగించి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడు. అంతే కాకుండా 2018లో అనారోగ్య కారణాల చేత తన పార్టీ బాధ్యతలు లంబాల కేశవరావు అప్పగించి లొంగిపోకుండా ఇతర దేశాలలో తులదాచుకున్నట్లు సమాచారం మాస్టర్ మైండ్ ఉద్యమ నాయకుడు ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి వృద్ధాప్యం కారణంగా ఇతర దేశాలైన నేపాల్ ,ఫిలిప్పిన్, ఆగ్నేసియా దేశాలలో తల దాసుకున్నట్లు సమాచారం, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీని 2026 మార్చ్ చివరిలోపు నక్సలైట్లు లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేయడంతో అనేకమంది నక్సలైట్లు ఎన్కౌంటర్ కాగా అనేకమంది నక్సలైట్లు లొంగి పోతున్నారు. అందులో భాగంగానే గణపతిని ఏ ప్రాంతంలో ఉన్నారు ఆచూకీ కోసం పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. వృద్ధాప్యంలో ఉన్న గణపతి ఆచూకీ లభ్యం అయితే పోలీసులకు లొంగిపోవడానికి సిద్ధంగా ఉన్నాడా లేదా అనేది తెలియాల్సి ఉంది.

## "వార్త " కు స్పందన

### మెట్‌పల్లి వేములవాడ బస్సు రూటు ప్రారంభించండి

### కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్
### దైవ దర్శనానికి తగ్గనున్న దూర భారం
### ఆర్ ఎం కు తక్షణమే ప్రారంభించాలని ఫోన్
### వార్త కు స్పందించిన కరీంనగర్ డిప్యూటీ రీజినల్ మేనేజర్
### మంజూరు కోసం రవాణా శాఖ మంత్రి
### పేషి నుండి అందిన లేఖ
### బస్సు రూట్ కోసం ప్రతిపాదనలు సిద్ధం.!
### మంజూరు కాగానే బస్సు రూట్ ప్రారంభం

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి వేములవాడ బస్సు ఆగింది.! అన్న శీర్షికన వార్త జాతీయ దినపత్రికలో బుధవారం ప్రచురితం అయింది. స్పందించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అలాగే ఆర్టీసీ కరీంనగర్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భూపతి రెడ్డి లు " ప్రభాతవార్త " తో ఫోన్లో మాట్లాడారు. మెట్ పల్లి వేములవాడ వయా ఆత్మకూరు మీదుగా బస్సు రూట్ ను ప్రారంభించాలని ఆర్టీసీ కరీంనగర్ రీజినల్ మేనేజర్ కు గురువారం ఫోన్ లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడారు. మెట్ పల్లి డివిజన్ ప్రజల సౌకర్యార్థం ఈ రూట్ వల్ల వేములవాడ రాజన్న దైవ దర్శనానికి వెళ్లే భక్తులకు దూర భారం తగ్గి సమయం ఆదా అవుతుందన్నారు. కరీంనగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ బస్సు రూట్ త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు. మంజూరు కాగానే బస్సు రూట్ ప్రారంభిస్తాం ఆర్టీసీ కరీంనగర్ రీజియన్ డిప్యూటీ మేనేజర్ భూపతిరెడ్డి మెట్ పల్లి వేములవాడ బస్సు రూటు ఆగిందన్న శీర్షికన వార్త జాతీయ దినపత్రికలో ప్రచురితం కావడంతో ఆర్టీసీ కరీంనగర్ రీజియన్ డిప్యూటీ మేనేజర్ భూపతిరెడ్డి ప్రభాతవార్తతో శుక్రవారం ఫోన్లో మాట్లాడారు. మెట్ పల్లి వేములవాడ వయా ఆత్మకూర్ బస్సు రూట్ కోసం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మంజూరు చేయాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే కోరుట్ల నియోజకవర్గ ప్రజాప్రతిథులు మెట్ పల్లి వేములవాడ బస్సు రూటు కోసం తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం సమర్పించడంతో అట్టి మంత్రి సిఫార్సు లేఖ కరీంనగర్ ఆర్టీసీ రీజియన్ కార్యాలయానికి వచ్చిందన్నారు. ఈ రూట్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రూట్ మంజూరు కాకపోవడం వల్లనే బస్సు రూట్ ను ప్రారంభించలేకపోయామని తెలిపారు. ఈ రూట్ కోసం తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఉన్నతాధికారుల నుండి నూతన బస్సును కేటాయించగానే ప్రారంభిస్తామన్నారు.


మెట్‌పల్లి - వేములవాడ
బస్సు రూట్ ఆగింది..!
ఆర్టీసీ రీజియన్ నుంచి మంజూరు.. ఆపింది ఎవరు?
కోరుట్ల ఎమ్మెల్యే నా... జువ్వాడి నర్సింగరావా..?
ప్రజల్లో చర్చ మెట్‌పల్లి డివిజన్ ప్రజల కల నెరవేరేనా..?




# కుంగిపోయిన ఎస్సారెస్పీ బ్రిడ్జి

### నిర్లక్ష్యపు నీడలో ఇరిగేషన్ అధికారులు
### నిలిచిన రాకపోకలు పట్టించుకోని అధికారులు
### ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు ప్రజలు

**చొప్పదండి ప్రభాతవార్త:** నీటిపారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యపు నీడలో విధులను నిర్వర్తిస్తున్నారు అని చెప్పడానికి ఈ సంఘటన నిదర్శనంగా చెప్పుకోవచ్చు నెల నెల జీతాలు తీసుకునే అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు చొప్పదండి మండల పరిధిలోని భూపాలపట్నం వెదురుగట్ట గ్రామాల మధ్య డి86 బ్రిడ్జి కుంగిపోయి ప్రమాద భరితంగా మారి రాకపోకలు గత మూడు రోజులుగా పూర్తిస్థాయిలో నిలిచిపోయాయి వెదురుగట్ట గ్రామం నుండి ప్రజలు నిత్యము పనుల కోసము చొప్పదండి మండల కేంద్రంతో పాటు జూలపల్లి నుండి పెద్దపల్లి వరకు ప్రయాణాలను చేస్తూ ఉంటారు కరీంనగర్ నుండి చామనపల్లి జూబ్లీ వెదురుగట్ట గ్రామాల నుండి భూపాలపట్నం మీదుగా చొప్పదండికి ఆర్టీసీ బస్సు పలు వాహనాలు నడుస్తూ ఉంటాయి. విద్యార్థుల బస్సులు కూడా కరీంనగర్ చొప్పదండి పాఠశాలలకు చెందిన బస్సులు ఈ గ్రామాల నుండి పయనిస్తూ ఉంటాయి డి 86 కాలువ బ్రిడ్జి పూర్తిస్థాయిలో కృంగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి గత రెండు నెలల కిందటనే కొందరు నాయకులు ఇరిగేషన్ అధికారులకు లిఖితపూర్వకంగా బ్రిడ్జి ప్రమాద భరితంగా ఉందని మరమ్మతులు చేయించాలని పేర్కొన్నప్పటికీ వారు స్పందించకపోవడంతో ఇరిగేషన్ అధికారులు ఏ విధంగా విధులను నిర్వర్తిస్తున్నారు స్పష్టంగా అర్థమవుతుందని పలువురు పేర్కొంటున్నారు ఇరిగేషన్ అధికారులకు సక్రమంగా పనులే లేవంటే ఉన్న సమస్యలను కూడా పరిష్కరించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ప్రజలు రైతులు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై బ్రిడ్జి ప్రమాద భరితంగా ఉందని భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగోని కిట్టు గౌడ్ గత రెండు నెలల క్రితం ఉన్నత అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు అయినప్పటికీ అధికారులు తమ నిర్లక్ష్యాన్ని విడలేదు కానీ వారు చేసిన నిర్లక్ష్యం వల్ల గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇటు ఆర్టిసి బస్సులు అటు ప్రైవేటు విద్యాసంస్థల బస్సులు నడపాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు బస్సులు కూడా నిలిచిపోయినట్లు ప్రయాణికులు గ్రామస్తులు పేర్కొన్నారు ఈ బ్రిడ్జి పై నుండి నిత్యం వేలాది మంది ప్రయాణం చేయడంతో పాటు రైతులు కూడా పయనిస్తూ ఉంటారు వీరందరూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అంటే ఇది కేవలం ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం మాత్రమేనని పేర్కొంటున్నారు నిర్లక్ష్యం వహించిన అధికారులపై తక్షణమే శాఖ పరమైన చర్యలు తీసుకొని తక్షణ మరమ్మత్తులు చేపట్టాలని ప్రజాప్రతినిధులను మాజీ ఉపసర్పంచ్ బైరగోని కిట్టు గౌడ్ కోరుతున్నారు పట్టించుకోకుంటే ఎస్సారెస్పీ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు.



### కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిందేమిటి...?

# కూల్చివేతలు తప్ప

### రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలే కూల్చేస్తారు
### కాంగ్రెస్ కు ఓట్లేసి ప్రజలు పొరపాటు చేశారు
### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 4 కోట్ల ఇండ్లు నిర్మించిందనీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.మోదీ పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇచ్చే విషయంలో పోటీ పడుతుంటే... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లను కూల్చే విషయంలో పోటీ పడుతోందనీ ఆరోపించారు.నానా కష్టాలు పేదలు అప్పోసప్పో చేసి బతకడానికి ఇండ్లు కట్టుకుంటే వాటిని కూల్చడం దుర్మార్గమని మండిపడ్డారు.

### రేవంత్ రెడ్డి పనితీరు మారకపోతే...

రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలే కూల్చివేస్తారని చెప్పారు. తక్షణమే పేదల ఇళ్ల కూల్చివేతను ఆపాలని, లేనిపక్షంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. శుక్రవారం కరీంనగర్ లోని 51వ డివిజన్ లో రూ.16 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ బండారి వేణు సహా పలువురు నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. 51వ డివిజన్ లో వర్షం వస్తే ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను కాంగ్రెస్ పెద్దలపై ఒత్తిడి తెచ్చి తీసుకొస్తా, రాజకీయాలకు తావివ్వకుండా అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.

### ఇతర పార్టీల నేతలకు కూడా విజ్ఞప్తి

కలిసి కట్టుగా పనిచేస్తూ నిధులు తీసుకొచ్చి కరీంనగర్ ను ఆదర్శంగా అభివృద్ధి చేద్దమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోస్తా ఇవ్వడం లేదు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట తప్పారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా వేస్తామని ఫిబ్రవరి 4న మిర్యాలగూడలో రేవంత్ రెడ్డే ప్రకటించారు. ఇట్లాంటి హామీలు చాలా ఇచ్చారు,మాట తప్పారు. వాస్తవానికి ముఖ్యమంత్రి నోటి నుండి ఏ మాట వచ్చినా శాసనం కావాలి, కానీ రేవంత్ రెడ్డి, ఆయన మంత్రులు కేసీఆర్ దగ్గర ట్రైనింగ్ తీసుకుంటున్నారనీ విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయరు, నమ్మించి ఓట్లేయించుకుని మోసం చేస్తారన్నారు. రైతు భరోసా ఇస్తామని చెప్పి, రూ.9 వేల కోట్లు రడీగా ఉన్నాయని పదేపదే చెబుతూ వార్తలు రాయించుకున్నారు. కానీ ఇంతవరకు ఆ ఊసే లేదన్నారు.అధికారంలోకి వచ్చాక రైతు భరోసా ఒక దఫా ఎగ్గొట్టారు. ఎన్నికలొస్తే ఏదో ఒక హామీని తూతూ మంత్రంగా అమలు చేసినట్లు నటించి వార్తలు రాయించుకోవడం... ఆ ఎన్నికలైపోగానే వాటిని మర్చిపోవడం వాళ్లకు అలవాటైందన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలొచ్చే టైంలో మళ్లీ ఏదో ఒక డ్రామాలాడతారన్నారు. రాష్ట్ర ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో 6 గ్యారంటీలను అమలు చేయకపోయినా, డీఏలు, ఫీజు రీయంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోయినా ఓట్లేశారనీ తెలిపారు. దీంతో కాంగ్రెస్ నేతల్లో అహంకారం పెరిగిపోయిందన్నారు. అందుకే ఈసారి ప్రజలంతా కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. రైతు భరోసా గురించి కేబినెట్ లో ఎందుకు చర్చించలేదన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దేశవ్యాప్తంగా 4 కోట్ల ఇండ్లు కట్టించమన్నారు. మోదీ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టడానికి ముందుకు వస్తుంటే.... కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పేదల ఇండ్లను కూల్చే విషయంలో పోటీ పడుతోందన్నారు. కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు రెండూ ఒక్కటే. మున్సిపల్ ఎన్నికల్లోనూ కలిసే పోటీ చేశాయి,కలిసే పదవులు పంచుకున్నాయ న్నారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని రేవంత్ రెడ్డితోపాటు మంత్రు లు గత ఎన్నికల్లో మాట్లాడారు,మేం కూడా అదే చెప్పాం.కేంద్రానికి అప్పగిస్తే విచారణ జరిపిస్తున్నారు...



# వన్‌టౌన్ సీఐపై వెనుకబడిన వర్గాల కమిషన్ సీరియస్

ఏడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని సీపీకి ఆదేశం

బిజెపి నేత ఫిర్యాదుతో రంగంలోకి దిగిన జాతీయ కమిషన్

గోదావరిఖని, ప్రభాతవార్త:

వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి వ్యవహారం ఇప్పుడు జాతీయ స్థాయికి చేరింది. బిజెపి నాయకుడు కొండపర్తి సంజీవ్ కుమార్ పట్ల సీఐ అసభ్యంగా ప్రవర్తించారన్న ఆరోపణలపై జాతీయ వెనుకబడిన వర్గాల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, వారం రోజుల్లోగా పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని రామగుండం పోలీస్ కమిషనర్‌ను ఆదేశించింది. అసలేం జరిగిందంటే..?గతంలో ఓ సందర్భంలో సీఐ ఇంద్రసేనారెడ్డి తనను ఉద్దేశించి అసభ్య పదజాలంతో దూషించారని, అవమానకరంగా ప్రవర్తించారని బిజెపి నేత సంజీవ్ కుమార్ జాతీయ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి వెనుకబడిన వర్గాల నేతపై వివక్ష చూపడంపై ఆయన కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఫిర్యాదును ప్రాథమికంగా పరిశీలించిన కమిషన్, దీనిపై లోతైన విచారణ అవసరమని నిర్ణయించింది. ఆదేశాలు బేఖాతరు చేస్తే చర్యలు తప్పవు!కేంద్ర ప్రభుత్వ ఉప కార్యదర్శి సుజీత్ కుమార్ ఈ మేరకు స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశారు. నిర్ణీత ఏడు రోజుల గడువులోగా నివేదిక అందజేయాలని, ఒకవేళ నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సివిల్ కోర్టు అధికారాలు: గడువులోగా నివేదిక ఇవ్వని పక్షంలో, రాజ్యాంగంలోని ఆర్టికల్ 338బి ప్రకారం కమిషన్‌కు ఉన్న ఖిపౌర న్యాయస్థానఖి అధికారాలను ప్రయోగిస్తామని ఉత్తర్వుల్లో పేర్కొనడం గమనార్హం. అంటే, సంబంధిత అధికారులను నేరుగా సమన్లు జారీ చేసి పిలిపించే అధికారం కమిషన్‌కు ఉంటుంది. పోలీసు వర్గాల్లో కలకలంజాతీయ కమిషన్ నేరుగా రంగంలోకి దిగడంతో రామగుండం పోలీసు యంత్రాంగంతో పాటు రాజకీయ వర్గాల్లోనూ ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. సీపీ ఇచ్చే నివేదిక ఆధారంగా సీఐపై ఎలాంటి చర్యలు ఉంటాయనేది ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ చింతకుంటలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి ౹ ౘ సేవా సమితి శుక్రవారం రోజున ఫాల్గుణ మాసం శుక్ల పక్షం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని పత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం మరియు అమ్మ వారి ప్రసాదం తాంబూలం ప్రసాదం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం



జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు అనంతరం శ్రీ జ్ఞానయజ్ఞం ట్రస్ట్ విజయవాడ, తిరు సాయి రచించిన నాలో మహాభారతం పుస్తకం ఉచిత పంపిణి చేసారు ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వోడ్నాల లత, వడ్లగట్ట స్వాతి, సునీత, తార, హర్షిణి, గంగవ్వ అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న గుర్తుతెలియని వాహనం ..ఒకరు మృతి

మల్యాల/ప్రభాతవార్త:



నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలానికి చెందిన గోనపల్లి గంగాధర్ అనే వ్యక్తి ఆటో(38) నడుపుకుంటూ కుటుంబ పోషిస్తున్నాడు, శుక్రవారం మధ్యాహ్నం కరీంనగర్ జగిత్యాల మార్గంలోని హనుమాన్ టెంపుల్ సమీపంలో కరీంనగర్ నుండి జగిత్యాల వైపు ఎదురుగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఆటో నడుపుతున్న గంగాధర్ తీవ్రంగా గాయపడి ఉండగా, బాధితున్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని, మృతుడి భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

## ఘనంగా జగిత్యాల ఆల్ఫోర్స్ స్కూల్స్ ఫేర్వెల్ వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్తా:పట్టణంలో కృష్ణానగర్, శివవీధిలో గల ఆల్ఫోర్స్ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 10వ, 9వ తరగతి విద్యార్థుల కోసం"జాయ్" పేరుతో ఆత్మీయ వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి, మంచి ప్రయోజకులుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. నేటి పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయికి రావాలంటే జీవితంలో క్రమశిక్షణను అలవర్చుకోవాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవంగా మెలగాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాఠశాల అనుభవాలను, మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. జూనియర్ విద్యార్థులు సీనియర్లకు పాటలు, నృత్యాలతో అలరించి కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా తీర్చిదిద్దారు. అనంతరం చైర్మన్ సార్ మరియు ఉపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు




## సర్పంచ్ ఫిర్యాదుతో.. జిల్లా సిపి, ఎసిపిలకు రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమీషన్ నోటీసులు జారీ..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా వీణవంక మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ దాసరపు సరోజన గత నెల 29వ తేదిన వీణవంక గ్రామంలోని సమ్మక్క-సారలమ్మ జాతరలో తాను తన కుటుంబీకులు తన గ్రామస్తులతో కలిసి సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్దకు రాగా, అక్కడికే అమ్మవార్ల దర్శనం కోసం ఇదే గ్రామానికి చెందిన హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు అమ్మవార్ల దర్శనం కోసం వచ్చారు. వనదేవతలను భక్తిశ్రద్ధలతో రెండేళ్లకోసారి దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడానికి అక్కడికి వస్తే.. గ్రామ ప్రథమ మహిళనైన తనను, తన కుటుంబీకులను దళితులమన్న చిన్నచూపుతో అమ్మవార్లను దర్శించుకోకుండా అక్కడ తనను, తన కుటుంబీకులను అడ్డుకుని అవమానపర్చారని, అసమానత భావాలతో తన పట్ల ప్రవర్తించారని ఆవేదన చెందిన సర్పంచ్ దాసారపు సరోజన తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమీషన్‌కు కొద్ది రోజుల క్రితం ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపిన కమీషన్ శుక్రవారం కరీంనగర్ జిల్లా కమీషనర్ ఆఫ్ పోలీస్ మహ్మద్ గౌస్ అలం, హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మినారయణలకు కమీషన్ నోటీసులు జారీ చేసింది. సర్పంచ్ సరోజన తన ఫిర్యాదులో తన స్వగ్రామం వీణవంకలో తనపై, తన కుటుంబీకులపై అధికారులు అధికార దుర్వినియోగం, ఒక దళిత మహిళ గౌరవానికి భంగం, రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ హక్కుల ఉల్లంఘనకు వారు పాల్పడ్డారని సరోజన తన ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేసారు. దళితుల హక్కులను కాపాడవల్సిన రాజ్యాంగ ఆత్మకు పూర్తిగా ఇది విరుద్ధమని ప్రజల చేత ఎన్నికైన ఒక ఎస్సి మహిళ ప్రజాప్రతినిధిని ఆలయ దర్శనం చేయకుండా పోలీసు అధికారులు అడ్డకోవడం తాను ఎంతగానో మనోవేదనకు గురైయ్యానని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వీణవంక గ్రామంలో 29న జరిగిన ఈ సంఘటనపై స్వతంత్ర్య నిష్పక్షపాత విచారణ చేపట్టాలని, దళితులకు న్యాయం చేకూర్చాలని ఆమె ఎస్టి కమీషన్‌ను తన ఫిర్యాదులో ప్రాదేయపడింది. జరిగిన సంఘటనపై గ్రామ సర్పంచ్ సరోజనతో పాటు పంచాయితీ పాలకవర్గ సభ్యులు, పలువురు గ్రామస్తులు కమీషన్‌ను కలిసిన వారిలో ఉన్నారు. అధికారులకు ఎస్సి, ఎస్టి కమీషన్ విడుదల చేసిన నోటీసులో 30రోజుల్లోగా జరిగిన సంఘటనపై సమగ్ర నివేదిక సమర్పించాలని లేనిపక్షంలో కమీషన్ చర్యలు తీసుకుంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



## నేరాలు-దారుణాలు

# పెళ్లి పేరుతో మోసం

- లాడ్జిలో నగదు, బంగారం చోరీ
- నిందితుడితోపాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన లాడ్జి యాజమానిపై కేసు

వేములవాడ, ప్రభాతవార్త:

ఇన్‌స్టాగ్రామ్ పరిచయం పెళ్లి పేరుతో మోసానికి దారి తీసి, బాధితురాలి నగదు, బంగారం చోరీకి గురైన ఘటన వేములవాడలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. ధర్మపురి పట్టణానికి చెందిన ఒక మహిళకు విజయవాడకు చెందిన వంశీ అనే వ్యక్తి సోషల్ మీడియా ద్వారా పరిచయమై, పెళ్లి చేసుకుంటానని నమ్మించి వేములవాడకు రప్పించాడు. ఇద్దరూ కలిసి స్థానిక మహేశ్వరీ పరమేశ్వర లాడ్జిలో గది అద్దెకు తీసుకోగా, మహిళ బాత్ రూంలోకి వెళ్లిన సమయంలో వంశీ ఆమె బ్యాగులోని 3 తులాల బంగారు గొలుసు, రూ.10వేల నగదును దొంగిలించి పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుడి వివరాలు సేకరించే క్రమంలో లాడ్జ నిర్వాహకులు ఎలాంటి గుర్తింపు పత్రాలు తీసుకోకుండా, రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేయకుండా గది ఇచ్చినట్లు గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు నిందితుడితోపాటు లాడ్జి యాజమానిపై కూడా కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ మాట్లాడుతూ లాడ్జి నిర్వహకులు తప్పనిసరిగా అతిథుల గుర్తింపు పత్రాలు తీసుకోవాలని, సిసి కెమరాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతూ వ్యక్తి ఆత్మహత్య

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలంలోని కమ్మరిపేట గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కోటగిరి రాజేందర్ (60) అనే వ్యక్తి గురువారం రాత్రి తన నివాసంలో ఉరివేసుకుని మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, రాజేందర్ గత దాదాపు 15 సంవత్సరాలుగా నడుము నొప్పి, కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఎన్నోసార్లు ఆసుపత్రిలో చికిత్స పొందినప్పటికీ పూర్తి స్థాయిలో ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో పాటు, కుటుంబ ఆర్థిక ఇబ్బందులు ఉండటంతో మళ్లీ చికిత్స కొనసాగించలేక తీవ్ర మనస్తాపానికి గురైనట్లు సమాచారం. ఈ క్రమంలో జీవితం పట్ల విరక్తి చెందిన ఆయన 26 ఫిబ్రవరి రాత్రి 9 గంటల నుంచి 27 ఉదయం 6 గంటల మధ్య తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. మృతుడి భార్య కోటగిరి భారత ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేడిపల్లి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మన్నెగూడెంలో కోతుల బెడద.. వృద్ధుడిపై దాడి

**భీమారం, ప్రభాతవార్త:**భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో



కోతుల బెడద తీవ్రరూపం దాల్చింది. తాజాగా గ్రామానికి చెందిన చక్కరి కోట ధర్మయ్య (వృద్ధుడు)పై కోతులు దాడి చేయడంతో ఆయన తీవ్ర గాయాలపాల య్యారు. ఉదయం సమయంలో హోటల్ నుండి టిఫిన్ తీసుకొని ఎక్సెల్ వాహనంపై ఇంటికి వెళ్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆహారం సంచులు కనిపించగానే కోతులు ఒక్కసారిగా దాడికి దిగినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన ధర్మయ్యను స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉన్నప్పటికీ, ఈ సంఘటన గ్రామస్థుల్లో తీవ్ర భయాందోళనలు రేకెత్తించింది. రోజురోజుకు పెరుగుతున్న కోతుల బెడమన్నెగూడెంలో కోతుల సమస్య కొత్తది కాదు. గత కొన్ని నెలలుగా కోతులు గుంపులుగా సంచరిస్తూ ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు దోచుకెళ్లడం, పంటలను నాశనం చేయడం, పిల్లలు మరియు వృద్ధులపై దాడులకు పాల్పడడం వంటి ఘటనలు తరచుగా జరుగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ముఖ్యంగా ఉదయం మరియు సాయంత్రం సమయంలో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతోందని వారు అంటున్నారు. గ్రామస్తుల మాటల్లో, పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యపై స్థిరమైన చర్యలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతులను పట్టుకొని అటవీ ప్రాంతాలకు తరలించాలన్న డిమాండ్ ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఏ కార్యాచరణ చేపట్టలేదని వారు అంటున్నారు. అటవీశాఖ, గ్రామపంచాయతీ మరియు మండల స్థాయి అధికారులు సమన్వయంతో ముందుకు వస్తేనే సమస్యకు పరిష్కారం సాధ్యమని గ్రామస్థులు భావిస్తున్నారు.

కోరుట్ల వార్త

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**అదనపు కలెక్టర్**

**(లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్**

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

కోరుట్లలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాలను అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు నమోదు పుస్తకాన్ని పరిశీలించి, హాజరు శాతంపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు నియమితంగా తరగతులకు హాజరు కావాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతి, బోధన విధానాలపై కూడా సమీక్ష నిర్వహించారు.



హాస్టల్‌లో ఉన్న సదుపాయాలు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల వంటగదిని సందర్శించి, మధ్యాహ్న భోజన తయారీ విధానం, ఆహార నాణ్యత, నిల్వ విధానాలను పరిశీలించారు. విద్యార్థులకు పోషకాహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. వంటగది పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, నాణ్యమైన పదార్థాలు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. పాఠశాల నిర్వహణ సక్రమంగా కొనసాగేందుకు సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల శ్రేయస్సు, విద్యా ప్రమాణాల పెంపు కోసం కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఆయన వెంట మండల తహసీల్దార్ క్రిష్ణ చైతన్య, మండల విద్యాధికారి నరేష్, ఉపాధ్యాయులు తదితరులు న్నారు.

## కొండాపూర్ లో బ్రహ్మంగారి బుర్రకథ కళా ప్రదర్శన

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలంలోని కొండాపూర్ గ్రామంలో బ్రహ్మంగారి బుర్రకథ కళా ప్రదర్శన గురువారం నుండి ఆదివారం వరకు నిర్వహిస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలగర్భంలో కలిసిపోతున్నప్రాచీన సంప్రదాయ కథలను, కనుమరుగవుతున్న సంస్కృతిని మళ్లీ ప్రజలకు చేరువ చెయ్యడం ఆనందంగా ఉందన్నారు.బ్రహ్మంగారి దివ్య చరిత పారాయణం ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందేలా ఉంటుందన్నారు. ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులవ్వాలని కోరారు.

## కోరుట్ల సీనియర్ వైద్యుడు డా. వై. అనూప్ రావు బీజేపీలో చేరిక

**రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు**

**కండువా కప్పి క్రియాశీల సభ్యత్వం స్వీకరణ**

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ వైద్యుడు డాక్టర్ వై. అనూప్ రావు బిఆర్ఎస్ పార్టీ నుంచి భారతీయ జనతా పార్టీలో శుక్రవారం అధికారికంగా చేరారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పార్టీ కండువా కప్పి ఆయనకు క్రియాశీల సభ్యత్వాన్ని అందజేశారు.నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు సమక్షంలో ఈ చేరిక కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి, రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి పాల్గొనగా, కోరుట్ల నియోజకవర్గం నుంచి సుమారు 350 మంది కార్యకర్తలు, నాయకులు కోరుట్ల లోని అనూప్ రావు హాస్పిటల్ నుంచి హైదరాబాద్‌కు తరలివెళ్లారు. కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాలకు చెందిన నూతనంగా గెలిచిన కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**ప్రజా సేవే లక్ష్యంగా.. ప్రత్యక్ష రాజకీయాల్లోకి..**

**డాక్టర్ అనూప్ రావు**

ఈ సందర్భంగా డా. అనూప్ రావు మాట్లాడుతూ.. దేశాభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా బీజేపీలో చేరినట్లు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీతో కలిసి కృషి చేస్తానని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఇక నుంచి తాను ప్రత్యక్షంగా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

## రైతు వేదికలో ముగిసిన వార్డ్ సభ్యుల శిక్షణ కార్యక్రమం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం లో వార్డ్ సభ్యులసామర్థ్యాన్ని పెంపొందించే క్రమంలో ప్రభుత్వం గ్రామీణ పంచాయత్ రాజ్ వ్యవస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఎంపీడీఓ అంజుమా మాట్లాడుతూ పంచాయితీ రాజ్ వ్యవస్థలో వార్డ్ సభ్యుల హక్కులు భాధ్యతలు, వారి పాత్ర తెలిపేందుకు ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీవో నీరజ, అధికారులతో పాటు ట్రేనర్లు రవీందర్, ఆదిరెడ్డి, పూజిత, అపర్ణ,వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## కట్లకుంట జిల్లా పరిషత్ పాఠశాలలో సాంఘిక శాస్త్ర మేళా

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల కట్లకుంట లో శుక్రవారం సాంఘిక శాస్త్ర మేళాను ప్రధానోపాధ్యాయులు హనుమాన్ సాగర్ ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు అనుమల్ల వైకుంఠం పర్యవేక్షణలో విద్యార్థినీ విద్యార్థులు 34 ప్రదర్శనలను ప్రదర్శించడం జరిగినది. ఈ మేళా ఉద్దేశం భూమి ఏ విధంగా గుండ్రంగా ఉంటుంది దానికి గల కారణాలు, సమాజంలో పౌరుల యొక్క విధులు,హక్కులు ఏమిటో వాటి గురించి చూపిన ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఓటు హక్కు ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకునే విధానం గురించి ప్రదర్శన,వివిధ దేశాలకు సంబంధించిన కరెన్సీ నోట్లు కాయిన్స్ ప్రదర్శించడం జరిగింది. ఒక బండికి కావలసిన పత్రాలు అన్ని ఏ విధంగా ఉండాలో చూపించిన విధానం, సాంఘిక శాస్త్రం గురించి విద్యార్థులకు తెలియడంలో కనుమరుగవుతున్న ఈ రోజులలో వరుసగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు వైకుంఠం 4వ సారి ఈ మేళా ద్వారా విద్యార్థులకు తెలియజేసి వారిలో నైతిక విలువల గురించి, చరిత్ర గురించి అద్భుతంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు శ్రీధర్, రాజయ్య, రమాదేవి, సంతోష్, గోపికృష్ణ, రవీందర్, ఇమామ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి ఉత్సవ రథాన్ని బహుకరించిన కౌన్సిలర్ దంపతులు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో శుక్రవారం భక్తి పరవశ వాతావరణంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలాల సాయిచంద్ రాధ 25వ వార్డు కౌన్సిలర్ దేవాలయానికి రూ. 1.30 లక్షల వ్యయంతో నిర్మించిన ఉత్సవ రథాన్ని వితరణ చేశారు. ఉత్సవ రథాన్ని పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్, దేవాలయ కమిటీ చైర్మన్ జిల్లా ధనంజయ్ ప్రారంభించారు. వేద మంత్రోచ్చారణల మధ్య రథాన్ని దేవాలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలాల సాయిచంద్ మాట్లాడుతూ,"నెల రోజుల క్రితం ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు ఉత్సవ రథాన్ని సమర్పించడం నాకు ఆనందాన్ని కలిగిస్తోందని అన్నారు. శివయ్యకు అమ్మవారికి ఈ విధంగా సేవ చేసే అదృష్టం దొరకడం అదృష్టంగా భావిస్తున్నా అని తెలిపారు.దేవాలయ ఉత్సవాల్లో ఈ రథం కీలక పాత్ర పోషించనుందని, భక్తుల ఆధ్యాత్మిక భావనను మరింత బలపరుస్తుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బండ్ల రవి కుమార్, ఆడెపు నరేష్, జక్కుల ప్రవీణ్, కట్కం వినయ్, అందె రాజ్ కుమార్, రుద్ర విఘ్నేష్, రాడం మహేందర్, గజెంగి మనీష్, బండి సురేష్, అందె రాజేంద్రప్రసాద్ తదితరులు, పాల్గొన్నారు

## గోవిందారం గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**- విశేష స్పందన**

**భీమారం, ప్రభాతవార్త:**



గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్, జీర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా, రేకుర్తి కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో భీమారం మండలం గోవిందారం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ పుల్లూరు ఉమాదేవి దేవయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు అడ్డగట్ల శంకర్, జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్ పాల్గొని శిబిరం లక్ష్యాలను వివరించారు. గ్రామీణ ప్రజలకు కంటి సంబంధిత సమస్యలను ముందస్తుగా గుర్తించి చికిత్స అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. శిబిరంలో మొత్తం 85 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 30 మందిని శస్త్రచికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమంలో రేకుర్తి కంటి హాస్పిటల్ టెక్నీషియన్ సురేందర్, పసునూరు సర్పంచ్ గణేష్, లయన్స్ క్లబ్ కార్యదర్శి గుండేటి గంగాధర్, కోశాధికారి సామల శ్రీహరి, డి.దేవదాస్, ఉపసర్పంచ్ స్వామి, మాజీ జెడ్పిటిసి సభ్యులు నెల్లుట్ల ప్రభాకర్, స్థానిక నాయకులు నరహరి, ఎన్ఆర్ఐ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిఎం, కార్ ఆటో, అంబులెన్స్ డ్రైవర్ లకు ట్రాఫిక్ పై అవగాహన

**కోరుట్ల, ప్రభాతవార్త :**



అరైవ్ అలైవ్ ప్రోగ్రాం లో భాగంగా కోరుట్ల పట్టణంలో, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో, లారీ, డిసిఎం, కార్ ఆటో, అంబులెన్స్ డ్రైవర్ లందరికీ ట్రాఫిక్ మీద అవగాహన, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల డాక్టర్లు సంపత్ కుమార్, సుమన్, రేణి హాస్పిటల్ డాక్టర్ సమీర్ ఆధ్వర్యంలో 210 డ్రైవర్ల అందరికీ కంటి, వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులను, 160 మందికి ఉచిత కంటి అద్దాలను అందించారు. మెట్పల్లి డిఎస్పి ఏ. రాములు, కోరుట్ల సిఐ బి. సురేష్ బాబు, మెట్పల్లి సీఐ అనిల్ కుమార్, కోరుట్ల ఎస్సైలు ఎం చిరంజీవి, రామచంద్రం, మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా అస్త్ర వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు**

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:**

పెద్దపల్లిలోని మదర్ తెరిసా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో అస్త్ర శీర్షికన వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పిలుపునిచ్చారు. గౌరవ అతిథులుగా ఏసీపీ జి. కృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, ఐటి ప్రవీణ్, ఎస్సై లక్ష్మణ్ రావు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తోడుపునూరి శ్రీనివాస్ వార్షిక నివేదికను సమర్పిస్తూ గత ఏడాది సాధించిన విజయాలను వివరించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని కుమారపు రవళిని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రత్యేకంగా సన్మానించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ ఎడవల్లి నవత మాట్లాడుతూ.. గత 27 ఏళ్లుగా తమ కళాశాల బయోటెక్నాలజీ, ఫార్మాస్యూటికల్, బయో మెడికల్ ఇంజనీరింగ్ వంటి వినూత్న కోర్సులను



ప్రవేశపెడుతూ విద్యార్థులకు ఉపాధి కల్పిస్తోందని, ఇప్పటికే నాలుగు సార్లు గోల్డ్ మెడల్స్ సాధించామని గర్వంగా తెలిపారు. కళాశాల చైర్మన్ అడవల్లి నవీన్ కుమార్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు డాక్టర్ ఏ. రమేష్, డాక్టర్ శ్రీధర్, వంశీరాజ్, సవిత, రవి, డాక్టర్ టి. రమేష్, అకౌంట్ ఆఫీసర్ పి. పవన్ కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శక్తి వేదికపై పెద్దాపూర్ కెరటాలు

**అక్షర శక్తి చాటిన విద్యార్థులు**

**జిల్లా స్థాయిలో మోడల్ స్కూల్ ఘనత**

**విద్యార్థులను అభినందించిన సర్పంచ్**

**జూలపల్లి, ప్రభాతవార్త:**

విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మంచి అనుబంధమేర్పడి విద్యార్థులు చదువు నేర్చుకోవడంలో అడ్డంకులు తొలగాలి అనే లక్ష ్యంతో జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శక్తి కార్యక్రమం ముగింపు వేడుక నిన్న గురువారం 26022026 న పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగింది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో కేవలం ఇద్దరి విద్యార్థులకు మాత్రమే వారి సర్వతోముఖాభివృద్ధి వలన ఆహ్వానముంది. వారు జూలపల్లి మండలం పెద్దపూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ లో ఎనిమిదవ తరగతి చదువుతున్న తీగల రామ్ చరణ్, తొమ్మిదవ తరగతి చదువుతున్న నేరెళ్ల అర్నితలు ఈ ఇద్దరు విద్యార్థులు వారి చదువు, సర్వతో ముకాభివృద్ధి ఎలా సాధించగాలిగారో అనార్గళంగా మాట్లాడి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా



విద్యాధికారి శారద, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం. షేక్, జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ కవిత చే ప్రత్యేకంగా ప్రశంపబడినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వి. సరిత, జెండర్ ఈక్విటీ టీచర్ ఎన్. సుమలత పాల్గొన్నారు. మోడల్ స్కూల్ పెద్దాపూర్ లో ఉపాధ్యాయుల పనితీరును జిల్లా స్థాయి అధికారులు కొనియాడారు. శుక్రవారం పెద్దాపూర్ మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన అభినందన సభ లో ఆ ఇద్దరు విద్యార్థులని గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తొగరు శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల పనితీరును అభినందిస్తూ, పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకి, పెద్దపూర్ గ్రామానికి మంచి పేరు తేవాలని, మంచి భవిష్యత్తుని కలిగి ఉండాలని కోరారు.

# మైనర్ విద్యార్థినిపై వేధింపుల ఆరోపణలు

**వైస్ ప్రిన్సిపల్‌పై ఫిర్యాదు – బాలల సంరక్షణ శాఖ దర్యాప్తు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అన్నపూర్ణ కాలనీ పరిధిలోని మల్కాపూర్ ప్రాంతంలో ఉన్న శ్రీ అక్షర పాఠశాల ్లో వైస్ ప్రిన్సిపల్‌పై మైనర్ విద్యార్థినిపై మానసిక వేధింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనపై బాధిత విద్యార్థినీ కుటుంబ సభ్యులు మండల విద్యాధికారి (ఎంఈఓ), జిల్లా విద్యాధికారి (డీఈఓ)లకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అయితే "సీబీఎస్ఈ పాఠశాలకు ఇది వర్తించదు" అనే విధంగా స్పందన రావడంతో, బాధిత కుటుంబం జిల్లా బాలల సంరక్షణ విభాగాన్ని ఆశ్రయించింది. ఫిర్యాదు అందుకున్న వెంటనే జిల్లా బాలల సంరక్షణ శాఖ అధికారులు పాఠశాలకు చేరుకుని విద్యార్థులతో ప్రత్యేకంగా విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా పలువురు విద్యార్థులు వైస్ ప్రిన్సిపల్ తమపై మానసికంగా ఒత్తిడి తీసుకొస్తూ, అనుచితంగా ప్రవర్తిస్తున్నారని వెల్లడించినట్లు సమాచారం. ఈ ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి (డబ్ల్యూఓ) వేణుగోపాల్ ఆదేశాల మేరకు సీడీపీఓ అలేఖ్య పటేల్‌తో పాటు సూపర్వైజర్లు షేరీన్, మమత, కనకరాజు విచారణలో పాల్గొన్నారు. విద్యార్థుల వాంగ్మూలాలను నమోదు చేసి, ప్రాథమిక నివేదిక సిద్ధం చేసినట్లు తెలిసింది. ఈ ఘటనపై ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత వ్యక్తిని వెంటనే విధుల నుండి తొలగించి, చిన్నారుల భద్రతను నిర్ధారించాలని వారు కోరుతున్నారు. పిల్లల భద్రత, గౌరవం, మానసిక ఆరోగ్యం కాపాడటం ప్రతి విద్యాసంస్థ యొక్క ప్రాథమిక బాధ్యత అని తల్లిదండ్రులు స్పష్టం చేశారు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



# వార్డు ప్రజల రుణం తీర్చుకోలేనిది

**-మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



వార్డు ప్రజల రుణం తీర్చలేనిదని మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక నాలుగవ వార్డులో వార్డు కౌన్సిలర్ గా ఘనవిజయం సాధించిన సందర్భంగా వార్డు లోని మహిళ లందరినీ స్థానిక వార్డు మాజీ జెడ్పిటిసి ఆయిల రమేష్, నాయకులు పేగడ పరశు షరాము లు తో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే దివంగత బిరుదు రాజమల్లు తనయుడిగా తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించడం అభినందనీయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహాయ సహకారాలతో మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉండి మున్సిపల్ పరిధిలోని కౌన్సిలర్లు అందరి ఆమోదంతో ఎన్నికయ్యానని ప్రజల రుణం తీర్చుకోలేనిదని మున్సిపల్ తో పాటు వార్డులో ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని వార్డు తోపాటు మున్సిపల్ లో ఎమ్మెల్యే సహకారంతో నిధులు వెచ్చించి అభివృద్ధి చేపడుతానని అన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వార్డు మహిళల తోపాటు పలువురు పాల్గొన్నారు.

# నేడే ప్రపంచ దర్జీ కళ దినోత్సవం

**శుభాకాంక్షలు తెలిపిన అవార్డు గ్రహీత శ్రీనివాస్**



**ఓదెల, ప్రభాతవార్త:** ఓదెల మండల కేంద్రంలో సాధారణ టైలర్‌గా ప్రారంభమైన ప్రయాణం.. క్రమంగా ఎంబ్రాయిడ్ డిజైనర్‌గా ఎదిగి తన ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న వ్యక్తి ఓదెలకు చెందిన క్యాతం శ్రీనివాస్ దర్జీ వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా కళగా భావిస్తూ ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఆయనకు ఇదివరకు జాతీయ స్థాయి గుర్తింపు లభించిందియువ చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 4న హన్మకొండలో నిర్వహించనున్న జాతీయ పురస్కారాలకు క్యాతం శ్రీనివాస్ ఎంపికయ్యారు. స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారిని ఎంపిక చేస్తున్న నేపథ్యంలో, ఎంబ్రాయిడ్ డిజైనింగ్‌లో ఆయన చూపిన ప్రతిభ, సేవా దృక్పథం గుర్తింపు పొందింది తన పని పట్ల నిబద్ధత, సృజనాత్మకత, కొత్త డిజైన్లపై ఆసక్తితో స్థానికంగా మంచి పేరు తెచ్చుకున్న శ్రీనివాస్, యువతకు కూడా ప్రేరణగా నిలుస్తున్నారు హన్మకొండలో జరిగిన ఆయన కు ఈ జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో శ్రీనివాస్ అందరికీ ప్రపంచ టైలర్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# స్మశాన వాటికలో సోలార్ ప్రాజెక్టు వద్దు

**సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా రద్దు చేయకపోతే నిరాహార దీక్షలు చేపడతామని కల్లెపల్లి అశోక్ హెచ్చరిక**

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** రాఘవాపూర్ గ్రామంలోని స్మశాన వాటిక స్థలంలో నిర్మిస్తున్న సోలార్ ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులు శుక్రవారం స్మశాన వాటికలోనే ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా అన్ని కులాల వారు స్మశాన వాటికగా వాడుకుంటున్న భూమిలో, సమాధులను తొలగించి సోలార్ ప్రాజెక్టును నిర్మించడం దారుణమన్నారు. గ్రామంలో 100 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ, స్మశాన వాటికనే ఎంచుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నా పట్టించుకోని అధికారులు, ప్రాజెక్టు కోసం సమాధులను కూల్చివేయడం సరైనది కాదన్నారు. వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కుమ్మరి నవీన్, జిల్లాల ప్రశాంత్, కునుకుల సతీష్, కుమార్, సారయ్య, మహేష్, ప్రవీణ్, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వార్డు ప్రజల రుణం తీర్చుకోలేనిది

**మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ**

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



వార్డు ప్రజల రుణం తీర్చలేనిదని మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక నాలుగవ వార్డులో వార్డు కౌన్సిలర్ గా ఘనవిజయం సాధించిన సందర్భంగా వార్డు లోని మహిళ లందరినీ స్థానిక వార్డు మాజీ జెడ్పిటిసి ఆయిల రమేష్, నాయకులు పేగడ పరశు షరాము లు తో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే దివంగత బిరుదు రాజమల్లు తనయుడిగా తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించడం అభినందనీయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహాయ సహకారాలతో మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉండి మున్సిపల్ పరిధిలోని కౌన్సిలర్లు అందరి ఆమోదంతో ఎన్నికయ్యానని ప్రజల రుణం తీర్చుకోలేనిదని మున్సిపల్ తో పాటు వార్డులో ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని వార్డు తోపాటు మున్సిపల్ లో ఎమ్మెల్యే సహకారంతో నిధులు వెచ్చించి అభివృద్ధి చేపడుతానని అన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వార్డు మహిళల తోపాటు పలువురు పాల్గొన్నారు.

## సిరిసిల్ల వార్త



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై విజిలెన్స్ అధికారుల విచారగం

**భీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండల కేంద్రంలోని బీసీ కాలనీలో పంపిణీకి నోచని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై విజిలెన్స్ అధికారులు శుక్రవారం విచారణ నిర్వహించారు. బీసీ కాలనీలో అధికారికంగా పట్టాలు పంపిణీ చేయని 38 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అక్రమంగా నివాసం ఉంటున్నారని ఫిర్యాదు మేరకు విజిలెన్స్ సిఐ ప్రశాంత్ రావు, విజిలెన్స్ తహసిల్దార్ దినేష్ రెడ్డి లతో కూడిన అధికార బృందం విచారణ చేపట్టారు. అనధికారికంగా నివాసముంటున్న ఇళ్లలోని వారిని విచారించారు. వారి వద్దనున్న ఆధారాలను సేకరించారు. అర్హులమై ఉండి ఇండ్లు రానందునే నివాసముంటున్నట్లు పలువురు అధికారులకు వివరించారు. పంపిణీ జరగని ఇండ్లలో అక్రమంగా నివాసం ఉంటున్నారన్న ఫిర్యాదు మేరకు విచారణ జరిపినట్లు విజిలెన్స్ అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. సమగ్ర



విచారణ అనంతరం అర్హులైన వారికి ఇండ్ల కేటాయింపు జరుగుతుందన్నారు. ఇకపోతే బీసీ కాలనీలో 160 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి అందులో 122 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి పట్టాలు పంపిణీ చేయగా, మిగిలిన 38 ఇండ్లలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇండ్లలో నివాసముంటున్నారని ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అధికారులు విచారణ జరిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయమై స్థానిక తహసిల్దార్ మారుతి రెడ్డి ద్వారా విజిలెన్స్ అధికారులు వివరాలు సేకరించారు.

## గొల్లపల్లిలోపశు వైద్య శిబిరం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలంలోని గొల్లపల్లి గ్రామంలో శుక్రవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ రడం లక్షి ్మ అధ్యక్షతన జరిగిన శిబిరములోఅధికారులు పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, పశు వైద్య అధికారి ఇందిర, పూర్ణచంద్రిక, ఉప సర్పంచ్ ఒరుపుల లక్ష ్మన్, వార్డు సభ్యులు పత్రి అంజయ్య, దాసరి ఎల్లయ్య, రడం నాగయ్య, సూపర్ వైజర్ రాములు, గోపాల మిత్ర సభ్యులు రంజాన్, రాజయ్య, ఏసు రెడ్డి పాల్గొన్నారు.

## ఉజ్వల యోజన సిలిండర్ల పంపిణీ

**ముస్తాబాద్ ప్రభాత వార్త..**



మద్దికుంట గ్రామములో శుక్రవారం రోజు బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు కదిరే తిరుపతి ఆధ్వర్యములో ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన పథకంలో భాగంగా అర్హులైన లబ్దిదారులందరికి సిలిండర్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో మద్దికుంట గ్రామ సర్పంచ్ రాజమల్లవ్వ, ఉప సర్పంచ్ జినుక మల్లేశం, ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిపి శరత్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హన్మంతు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి కృష్ణ, కరికే దాసు, తాండ్ర రాంగోపాల్, అనిల్ వేణు, బిజెపికార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష యంగా చేపట్టిన"అరైవ్ ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున ఎల్లారెడ్డిపేట పోలీస్ వారి ఆధ్వర్యంలో అశ్విని హాస్పిటల్స్ సహకారంతో మండల పరిధిలోని వివిధ వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హాజరై శిబిరాన్ని ప్రారంభించి, అవసరమైన డ్రైవర్లకు ఉచిత కళ్లద్దాలు, మందులు అందజేశారు. , అన్ని మండల కేంద్రాల్లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా ఎస్పీ గారు అశ్విని హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్ అభినెయ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు రాహుల్ రెడ్డి, లక్ష ్మణ్, సిబ్బంది వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.

## నిరుపేదలకు బియ్యం పంపిణి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని నర్సక్కపేట గ్రామంలోసర్పంచ్ బెంద్రం శంకరమ్మ పేదలకు ఉచితంగా శుక్రవారం10 కేజీల బియ్యం అందించారు. ఎన్నికల హామీలో భాగంగా ప్రతి ఒక్కరికి ప్రతి నెల 10 కేజీల చొప్పున బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా గ్రామాన్ని ప్రజల సహకారముతోఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రంలో లబ్దిదారులు, గ్రామస్తులు ఉన్నార

## క్రీడలతో శారీరక దృఢత్వం పెరుగుతుంది

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. మండలములోని గాలిపెల్లి గ్రామంలో జరుగుతున్న జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ, వాలీబాల్ పోటీలను శుక్రవారం ఆయన ఆరంభించారు. క్రీడా పోటీలకు కబడ్డీ 40 టీములు, వాలీబాల్ 40టీములు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు ఈతరము యువజన సంఘ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పావని, ఈతరం యువజన సంఘం అధ్యక్షులు ఎస్పీ శ్రీనివాస్ గౌడ్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బట్టు పద్మ, కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపత్ రావు, జవారిపేట గ్రామ ఉప సర్పంచ్ అన్నాడి మహేందర్ రెడ్డి, సంఘ సభ్యులు పిల్లి వేణు, అర్కుటి ఎల్లయ్య, సంతోష్, పి ఈ టి లు పాల్గొన్నారు.

## పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో సర్దాపూర్ బెటాలియన్ కు 7 పథకాలు



**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సర్దాపూర్ 17వ బెటాలియంకు తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో ఏడు పథకాలను సాధించారు. 7 పతకాలతో 01గోల్డ్, 02 రజతం, 04కాంస్యం సత్తా చాటారు. శుక్రవారం సర్దాపూర్ బెటాలియంలో కమాండెంట్ సురేష్ క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గెలుపోటములు సహజమని, విజేతలు జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలని, ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించారు.

## దాచారములోఆరోగ్య లక్ష్మి కమిటీ ఏర్పాటు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలంలోని దాచారం గ్రామ రెండవ అంగన్వాడీ కేంద్రములో శుక్రవారం సర్పంచ్ కుడుముల రేణుక అధ్యక్షతన ఆరోగ్య లక్షి ్మ కమిటీ ఏర్పాటు చేశారు. చైర్ పర్సన్ సర్పంచ్ కుడుముల రేణుకతో పాటు కమిటీ సభ్యులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోఆశా కట్కూరి కస్తూరి, వివోలు గజ్జెల లత, శ్రీరాములు కమల, అంగన్వాడీ టీచర్ కోడిముంజ అరుణ ఉన్నారు.

## పదవ తరగతి మెమో పడిపోయింది.

**.తంగళ్ళపల్లి ప్రభాత వార్త.**

.తంగళ్ళపల్లి మండలం దేశాయి పల్లె గ్రామానికి చెందిన కంకణాల నందిని గత మూడు రోజుల క్రితం సిరిసిల్ల పట్టణం నుండి బస్సులో సిద్దిపేటకు వెళుతున్న సమయంలో మార్గమధ్యలో పదవ తరగతి మెమో పడిపోయింది. ఎవరికైనా కంకణాల నందిని కి చెందిన 10వ తరగతి మెమో దొరికితే ఈ క్రింది నెంబర్ కు 6303413223 వివరాలు తెలుపగలరు..

## పీఎంశ్రీ కార్యక్రమాల అమలు పరిశీలన.

**.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

.పీఎం శ్రీ కింద జిల్లాలోని పలు విద్యాలయాల్లో అమలు అవుతున్న కార్యక్రమాలను పీఎంశ్రీ నోడల్ అధికారి, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్, అర్బన్ ఎఫైర్స్ జాయింట్ సెక్రటరీ ప్రవీర్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని మోడల్ స్కూల్, కేంద్రీయ విద్యాలయాలను సందర్శించారు. మోడల్ స్కూల్, కేంద్రీయ విద్యాలయంలో పీఎంశ్రీ కింద అమలు చేస్తున్న కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. ఆయా పాఠశాలలో పూల మొక్కను నాటారు. పీఎంశ్రీ కింద జిల్లాలోని ఆయా స్కూల్ లలో చేపట్టిన పనులను త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులను పాఠ్యాంశాలతో పాటుగా అన్ని రంగాల్లో ఉత్తమ ప్రతిభ చూపేట తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రదర్శనలు, ఇతర కార్యక్రమాలను అభినందించారు. అన్ని విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో రాణించేలా ప్రోత్సాహం అందించాలని సూచించారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పీఎంశ్రీ అమలు పై సమీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, పాఠశాల విద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనార్దన్ రావు, సమగ్ర శిక్ష రాష్ట్ర కోఆర్డినేటర్ విక్రమ్ రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ దబ్బెడ హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో ఐ ఎన్ టి ఎస్ ఓ లో విద్యార్థుల ప్రతిభ

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**



: పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలల్లోని విద్యార్థులు ఐ ఎన్ టి ఎస్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలలో ఏజీఎం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఐ ఎన్ టి ఎస్ ఓ లెవెల్ 2 లో 209 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రాంబాబు, గాజుల గణేష్, కో ఇన్చార్జి రవీందర్ , ఒలంపియాడ్ ఇన్చార్జి వెంకటేష్ పాల్గొన్నారు.

## అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ ని పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ పాటి కుమార్ రాజా తల్లి లక్షీ ్మ చిత్రపటానికి వారం ఘనమైన నివాళులు అర్పించారు. పాటి కుమార్ రాజా కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి వీరి వెంట అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడ్డగడ్డ మురళి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిరిగిరి మురళి మొదలగువారు



# ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి



**-కష్టపడితేనే విజయం సాధిస్తారు**

**-క్రీడలలో గెలుపు ఓటములు సహజం**

**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేరు కొన్నారురాష్ట్ర స్థాయి సీఎం కప్ లో కిక్ బాక్సింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారులను అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ..తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ,స్పోర్ట్స్ యూనివర్సిటీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు...గ్రామ మండల జిల్లా రాష్ట్ర స్థాయి క్రీడలతో గ్రామాల్లో ఉన్న ప్రతిభ గల యువత క్రీడాకారులు గుర్తించి నాణ్యమైన శిక్షణ కు ఎంపిక చేయడమే సీఎం కప్ ముఖ్య ఉద్దేశం అన్నారు.సెకండ్ ఎడిషన్ సీఎం కప్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ కిక్ బాక్సింగ్ విభాగంలో హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో పాల్గొని ఏ హర్షిత్ గోల్డ్ మెడల్,పి కృష్ణ గోల్డ్ మెడల్ ఆర్ అక్షయ్ సిల్వర్ మెడల్ ఎం సాయి సృజన్ బ్రాంజ్ మెడల్ బి కనిష్క్ బ్రాంజ్ మెడల్ సాధించగా అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . ఈ కార్యక్రమంలో డీ వై ఎస్ ఓ రవికుమార్,సమీండ్ల శ్రీనివాస్, గన్నె రాజిరెడ్డి,జగిత్యాల జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మోర సుమన్ కుమార్, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,కోశాధికారి సంతోష్, కోచ్ గణేష్,ఆకుల మల్లేశం,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు మోహన్, తిరుమలయ్యా, శేఖర్,మోహన్ రెడ్డి,కూతురు రాజేష్,హరీష్,తదితరులు పాల్గొన్నారు.

# రక్త క్యాన్సర్ కేసులకు అత్యాధునిక వైద్య సేవలతో చికిత్స

**-యశోద ఆసుపత్రి కన్సల్టెంట్ మెడికల్, హీమటో ఆంకాలజిస్ట్ వంశీ కృష్ణ రెడ్డి**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



రక్త క్యాన్సర్ కేసులకు నిపుణులైన వైద్య బృందాల ద్వారా అత్యాధునిక వైద్య సేవలతో చికిత్సను అందిస్తున్నట్లుహైదరాబాద్ లోని మలక్పేట్యశోద ఆసుపత్రి కన్సల్టెంట్ మెడికల్, హీమటో ఆంకాలజిస్ట్ వంశీ కృష్ణ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాకేంద్రంలో శుక్రవారం నిరుపేదలకు హైదరాబాద్ లోని మలక్పేట్ యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మెడికల్, హీమటోఆంకాలజిస్ట్ డాక్టర్ జి. వంశీ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యంగా అత్యంత ప్రమాదకరమైన రక్త క్యాన్సర్ వలన కలిగే అనర్థాలపైఅవగాహన కల్పించి మాట్లాడారు. మనుషుల్లో తీవ్రమైన ప్లేట్లేట్ లోపంతో రక్త క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. దీనిని సకాలంలోగుర్తించి తక్షణమే చికిత్స అందించని పక్షంలో తీవ్రమైన రక్త స్రావాలు, సంక్రమణలు, అవయ వైకల్యం వంటి ప్రాణాంతక సమస్యలు ఏర్పడేఅవకాశం ఉంటుందన్నారు. నివారణ కోసం ఆధునిక ఆంకాలజీ, హీమటాలజీ చికిత్సలతో, ప్రోటోకాల్ ఆధారిత కెమోథెరపీ ద్వారా జబ్బునునయం చేయవచ్చునన్నారు. ఇటీవల కాలంలో జగిత్యాలకు చెందిన యువరోగి అత్యంత ప్రమాదకరమైన రక్త క్యాన్సర్తో బాధపడుతూమలక్పేట్ యశోద ఆసుపత్రి వైద్యులను ఆశ్రయించారన్నారు. వైద్యులు సమయానికి ఇండక్షన్, కన్సాలిడేషన్ కెమోథెరపీతో పాటు సమగ్రసహాయక చికిత్సల ద్వారా రోగి ప్రాణాలు కాపాడి విజయం సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో మలక్పేట్యశోద సూపర్ స్పెషాలిటీఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర, డిప్యూటీ జనరల్ మేనేజర్ లక్ష్మణ శ్రీకాంత్, సీనియర్ మేనేజర్ వాసుకిరణ్ రెడ్డితదితరులు ఉన్నారు.

# ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు

**-నానో ఎరువులపై రైతులకు మార్గదర్శనం**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నల్లగొండ రైతువేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఏటిఎమ్ఏ) ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం, నానో ఎరువుల వినియోగంపై సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎం. మాళవిక అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు రైతులకు ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులు, మారుతున్న సాగు విధానాలపై విశదీకరించారు. మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి మాట్లాడుతూ అధిక రసాయన ఎరువుల వినియోగం వల్ల నేలలోని సహజ సూక్ష్మజీవులు నశిస్తున్నాయని, దీని ప్రభావం భవిష్యత్ పంటలపై పడుతుందని తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయం పద్ధతులను అవలంబించడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. ట్రైకోడెర్మా వీరిడే, పీఎస్బీ (భాస్వరం కరిగించే బ్యాక్టీరియా) వంటి జీవ ఎరువుల వినియోగం పంటల ఆరోగ్యానికి, దిగుబడులకు మేలు చేస్తుందని వివరించారు. రిసోర్స్ పర్సన్ చంద్ర దీపక్ నానో సాంకేతికత ఆధారిత ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. నానో యూరియా, నానో డిఏపీ వాడకం వల్ల తక్కువ పరిమాణంలోనే సమర్థవంతమైన ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. దీంతో ఖర్చు తగ్గడంతో పాటు పర్యావరణానికి హాని తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జి. శ్రీనివాస్, ఏఈఓ శ్రీలత, రైతులు పాల్గొన్నారు.

# ఐ.ఎన్.టి.ఎస్.వోలో చైతన్య విద్యార్థుల ప్రభంజనం



**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త** పట్టణంలో చైతన్ హైస్కూల్ రెండవ బ్రాంచ్ 2025-26 విద్యా సంవత్సరం డిసెంబర్ నెలలో నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షలో 46 మంది విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచి బహుమతులు గెలుపొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులను ప్రిన్సిపల్ టి.సచిన్, వైస్ ప్రిన్సిపాల్ సారిక, డీన్ నిరోషా గారు అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య గార్లు ఎం.జి.ఎం,ఎం రాజు, రాష్ట్ర సమన్వయకర్త జయరాజ్ గారు, కరీంనగర్ కోఆర్డినేటర్ పి.ప్రవీణ్,ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

# తపోవన్ హైస్కూల్లో అట్టహాసంగా సైన్స్ డే వేడుకలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త**



జగిత్యాలలోని బైపాస్ రోడ్ లో గల తపోవన్ హైస్కూల్లో సర్ సి.వి. రామన్ జన్మ దినాన్ని పురస్కరించుకొని సైన్స్ డే వేడుకలు అట్టహాసంగా జరిగాయి. విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాలైన విజ్ఞాన శాస్త్ర సంబంధిత చార్టులు, ప్రాజెక్టులు తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు. పలువురు పోషకులు హాజరై విద్యుత్ వినియోగాన్ని ఆదా చేసే "ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్స్" ప్రదర్శన మరియు "మానవ శరీర వివిధ భాగాల ప్రయోగాత్మక డెమో"ను తిలకించి ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అనుమల శ్యామ్ మాట్లాడుతూ పాఠశాలలో ఆంగ్ల, గణిత భాషతో పాటు విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి కూడా ప్రోత్సాహం ఉంటుందని చెబుతూ వేడుకకు హాజరైన పోషకులకు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు మరియు విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం లో ప్రిన్సిపల్ శ్రీమతి శ్వేత మరియు సైన్సు ఉపాధ్యాయులు మాధవి,వాణి, జీవన్, రాజేష్ లు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

# ఘనంగా జగిత్యాల ఆల్ఫోర్స్ స్కూల్స్ ఫేర్వెల్ వేడుకలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**





జగిత్యాల కృష్ణానగర్, శివ వీధిలో గల ఆల్ఫోర్స్ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 10వ, 9వ తరగతి విద్యార్థుల కోసం "జాయ్" పేరుతో ఆత్మీయ వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి, మంచి ప్రయోజకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. నేటి పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయికి రావాలంటే జీవితంలో క్రమశిక్షణను అలవర్చుకోవాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల పట్ల గౌరవంగా మెలగాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాఠశాల అనుభవాలను, మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. జూనియర్ విద్యార్థులు సీనియర్లకు పాటలు, నృత్యాలతో అలరించి కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా తీర్చిదిద్దారు. అనంతరం చైర్మన్ సార్ మరియు ఉపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# దోషులను కఠినంగా శిక్షించాలని రజక సంఘం తరుపున డిమాండ్

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



నాగర్కర్నూల్ జిల్లా, కొమ్మర గ్రామం, మల్లన్న జాతర సందర్భంగా గుళ్లోకి వెళ్తున్న రజక కుటుంబాలని అగ్రకుల అహంకారులైన ట్రస్టీ మెంబర్స్ అడ్డుకొని, రెండు నెలల పసి బిడ్డని పాశవికంగా కాలితో తన్ని చంపారు. ఇట్టి మానవీయ చర్యను ఖండిస్తూ, దోషులను కఠినంగా శిక్షించి, ఆ కుటుంబానికి న్యాయం చేయాలని జగిత్యాల జిల్లా రజక సంఘం తరఫున ఖండిస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ రజక సోదరులు, గుండారపు రవీందర్, బోరగాళ్ల రాజేశ్వర్, మరిపెల్లి నారాయణ, బండపెల్లి లింగయ్య, బండపెల్లి ఎల్లయ్య, బండపెల్లి శ్రీనివాస్, బోరగాళ్ల శ్రీధర్, బోరగాళ్ల రాజేందర్, పోచంపల్లి మల్లేష్, గుండారపు విజయ్, మరిపెల్లి హన్మాండ్లు, బోరగాళ్ల రవి, మరిపెల్లి శివ, బోరగాళ్ల గంగాధర్, సట్ట శంకర్, సట్ట రవీందర్ పాల్గొన్నారు.

# గణితంపై పట్టుంటే పరీక్షల్లో విజయం సులభం

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటారు. ఎస్ఓఎఫ్ సంస్థ నిర్వహించిన అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలింపియాడ్ లో పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు అసమాన ప్రతిభ కనబరిచి బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలను సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు గణిత శాస్త్రం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గణితంలోని అంశాలను విశ్లేషణాత్మకంగా అర్థం చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో రాబోయే జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో విజయం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో గణితం పట్ల పట్టు సాధింపజేయడానికి వివిధ స్థాయిల్లో పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మెరుగైన ప్రదర్శన కనబరిచిన వారిని అంతర్జాతీయ



ఒలింపియాడ్లలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఒలింపియాడ్‌లో ప్రతిభ చాటి గోల్డ్ మెడల్స్ సాధించిన విజేతల వివరాలు వెల్లడించారు. రానున్న రోజుల్లో విద్యార్థులు మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేయాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చేతిరాత మారితే .. నుదిటి రాత మారుతుంది

### భగవతి విద్యాసంస్థల అధినేత రమణారావు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

నగరంలోనిప్రభుత్వ ఉన్నత పాఠశాల సప్తగిరి కాలనీలో భగవతి విద్యాసంస్థల సహకారంతో గత 15 రోజుల నుండి విద్యార్థులకు చేతిరాత అభివృద్ధిపై ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగింది. శుక్రవారం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న భగవతి విద్యాసంస్థల అధినేత బి రమణారావు మాట్లాడుతూ చేతి వ్రాత బాగుంటే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఎంత బాగా చదివినా రాయడం బాగా లేకపోతే దానిని సరైన విధానంలో వ్యక్తీకరించలేమని తెలిపారు. పరీక్షకుని దృష్టిలో సరైన చేతిరాత కలిగిన మూల్యాంకన పత్రం కనబడితే అందుకు అనుగుణంగా మంచి మార్కులు పొందే అవకాశం ఉందని తెలిపారు. చేతిరాత కోసం ఏదైనా చేయాలి అనుకున్నప్పుడు పాఠశాలలో విద్యార్థులకు చేతిరాతపై శిక్షణ ఇప్పిస్తే మంచి ఫలితాలు వచ్చాయని ఈ కార్యక్రమాన్ని పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా ఏదైనా ఒక ప్రభుత్వ పాఠశాలను దత్తత



తీసుకోవాలని కలెక్టర్ కోరడంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సప్తగిరి కాలనీ దత్తత తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఊహించిన దాని కంటే విద్యార్థుల చేతిరాతలో అద్భుతంగా మార్పు జరిగిందని 99 శాతం విద్యార్థులు చేతిరాతను అభివృద్ధి చేసుకోవడం ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రాజేందర్, ఉపాధ్యాయులు గాజుల రవీందర్, మంజూరలి, సి. హెచ్. శ్రీనివాస్, గీత, టి. తిరుపతి, ప్రసాద్ రావు, రామారావు, పద్మజ, భారతి, హరిత ఏ. మమత, మంజూరున్నిస షబానా, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రా

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా చిత్రా మిశ్రా శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రాను కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ ్మ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్ ,పలువురు జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**ధర్మపురి, ప్రభాతవార్త:** ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం బ్రహ్మోత్సవాలను వైభవంగా ప్రారంభించారు. ఉదయం వేళలో దేవస్థానం ఆధ్వర్యంలో ఈవో శ్రీనివాస్, పలక మండలి చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మితో పాటు అధికారులు, పాలకమండల సభ్యులు మంగళ వాయిద్యాలతో యాజ్ఞికులు కందల పురుషోత్తమ చార్య గృహానికి వెళ్లి ఆయనను దేవాలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం ఉత్సవ నిర్వహణ ఆచార్య బాధ్యతలు అప్పగించారు. అలాగే అర్చకులకు దీక్ష వస్త్రాలను అందజేశారు. దేవాలయంలో అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంకల్పాలు, అంకురార్పణ, కలశ స్థాపన పూజ, వాసుదేవా పుణ్యా వచనం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల్లోని క్షేత్రానికి వచ్చిన భక్తులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సిఐ రాం నర్సింహారెడ్డి, ఎస్ఐ మహేష్ , దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.



## ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని నల్లగొండ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మ ్మణ్, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్, నాయకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల వేతనాలపై వ్యాఖ్యలు అన్యాయం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

టీచర్లకు జీతాలు ఎక్కువగా ఉన్నాయంటూ విద్యా కమిషన్ చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం (ప్రఉసం) కరీంనగర్ జిల్లా శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. జిల్లా అధ్యక్షుడు గాజుల రవీందర్, కార్యదర్శి మోతె చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సంవత్సరానికి దాదాపు ఒకటిన్నర నుంచి రెండు నెలల జీతాన్ని ఇన్‌కమ్ ట్యాక్స్ రూపంలో చెల్లిస్తున్నారని గుర్తు చేశారు. వాస్తవంగా ఉపాధ్యాయులు సంవత్సరంలో కేవలం పది నెలల జీతాన్నే చేతికి అందుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. పీఆర్సీ, డీఏలు, రిటైర్మెంట్ బకాయిలు వంటి కీలక అంశాలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండగానే వేతనాలపై వ్యాఖ్యలు చేయడం అన్యాయమని విమర్శించారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు, బకాయిలు చెల్లించి, ఉపాధ్యాయుల హక్కులను గౌరవించాలని డిమాండ్ చేశారు. సమాజంలో ఉపాధ్యాయులు, సైనికులు, రైతులకు ఏమిచ్చినా తక్కువేనని వ్యాఖ్యానించారు. ఉపాధ్యాయులు కేవలం బోధనకే పరిమితం కాకుండా ఎన్నికలు, సర్వేలు, ప్రభుత్వ ప్రత్యేక కార్యక్రమాలు వంటి అదనపు బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారని గుర్తుచేశారు.

# కరీంనగర్ వార్త

## డివిజన్లలో మేయర్ ఆకస్మిక తనిఖీ

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**



నగర పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులను, కార్మికులను ఆదేశించారు. శుక్రవారం కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 7, 36 డివిజన్లలో మేయర్ పర్యటించారు. 36వ డివిజన్‌లో కార్పొరేటర్ తోట అనిల్‌తో కలిసి మారుతి నగర్ జెండా చౌరస్తా వద్ద పారిశుధ్య కార్మికుల హాజరు రికార్డులను పరిశీలించారు. 7వ డివిజన్ హౌజింగ్ బోర్డులో కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్‌తో కలిసి పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. కాలనీల్లో శుభ్రత పనులు నిర్వహిస్తున్న కార్మికులతో మాట్లాడి సూచనలు ఇచ్చారు. స్థానికంగా ఉన్న రెండు పార్కులను సందర్శించి వాకర్ల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రతి రోజు విధులకు హాజరై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, స్వచ్ఛ్ ఆటోల ద్వారా తడి, పొడి చెత్త వేరు వేరుగా సేకరించాలని సూచించారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, గార్బేజ్ పాయింట్ల వద్ద చెత్త కనిపించకుండా చూడాలని ఆదేశించారు. కార్మికులు భద్రతా పరికరాలు తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పారిశుధ్య అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్ సోషల్ మీడియా
## కో-ఆర్డినేటర్‌గా పెంట సుమంత్

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**



కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పెంట సుమంత్ కు నియామక పత్రాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. తిమ్మాపూర్ మండలం మక్తపల్లి గ్రామానికి చెందిన సుమంత్‌ను నియోజకవర్గ కో ఆర్డినేటర్ గా నియమించినందుకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ.. నా మీద నమ్మకం ఉంచి ఇంత మంచి అవకాశం ఇచ్చినందుకు దానిని సక్రమంగా వినియోగిస్తానని హామీ ఇస్తున్నా అన్నారు. ఈ ఎంపికకు సహకరించిన జిల్లా , మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాగిరెడ్డిపల్లిలో ఐబీ గ్రూప్ ప్రోటీన్ దినోత్సవం

**చిగురుమామిడి, ప్రభాత వార్త**

చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం రోజున ఐబి కంపెనీ ఆధ్వర్యంలో ప్రోటీన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఏ బి ఐ ఎస్ కంపెనీ ఎండి బహుదూర్ ఆలీ ఆదేశానుసారం భారతదేశంలోని 2500 గ్రామాలలో శుక్రవారం చికెన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి చికెన్ లో ప్రోటీన్ ఎక్కువగా ఉండటం వల్లనే మా యొక్క కోడి అనేది గట్టిగా మంచిగా, నాణ్యత గా ఉంటుంది అని అన్నారు. ప్రతి ఇల్లు, ప్రతి రోజు ఆరోగ్య కరమైన శరీరం, బలమైన కండరాలు కలిగి ఉండే ప్రోటీన్ ఆహారం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట బ్రాంచ్ మేనేజర్ దయానంద రెడ్డి, లైన్ సూపర్వైజర్ పవన్ కుమార్, స్థానిక సర్పంచ్ సన్నిల్ల కవిత వెంటేష్, ఉప సర్పంచ్, మహిళా గ్రూప్ సభ్యు లు రైతులు గందె కొమురయ్య, మంద శ్రీనివాస్, పవన్ కుమార్, హరీష్, సాయి, గట్టు కృష్ణస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...



**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;** పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అమ్మవారిని వేడుకున్నారు. జమ్మికుంట మండలం లోని జగ్గయ్య పల్లి గ్రామంలో గల పోచమ్మతల్లి అమ్మవారిని శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) దర్శించు కున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లను జగ్గయ్యపల్లిగ్రామ మాజీ సర్పంచ్ కనపర్తి వంశీధర్ రావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్లు కోలుగురి సురేష్, చింతల శ్రీనివాస్, పరశురామ్, లక్ష్మణ్ గ్రామ వార్డు సభ్యులు నోముల వినయ్, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ..నూతన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు ఆర్యవైశ్య యువజన సంఘం ఘన సన్మానం...

జమ్మికుంట పట్టణంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ తో పాటు ఆర్యవైశ్య కౌన్సిలర్లుగా ఎన్నికైన 25వ వార్డు కౌన్సిలర్ బచ్చు మాధవి శివశంకర్, 30వ వార్డు కౌన్సిలర్ చందా రాజు ఇతర వార్డు కౌన్సిలర్లను జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక గీతా మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన ప్రజాప్రతినిధులకు శాలువాలు, పూలమాలతో సత్కారం చేసి అభినందనలు తెలిపారు. ప్రజలకు సేవ చేయాలని, పట్టణ అభివృద్ధి కోసం కృషి చేయాలని సంఘం ప్రతినిధులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య యువకులు, పెద్దలు, వ్యాపారులు సంఘ సభ్యులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజాప్రతినిధులు తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం జమ్మికుంట ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తంగళ్ళపల్లి శ్యామ్ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ఘనంగా మాదిగ హక్కుల దండోరా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;**

జమ్మికుంట పట్టణంలోని ఆబాది జమ్మికుంటలో మాదిగ హక్కుల దండోరా 6వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మాదిగ హక్కుల దండోరా నాయకులు, హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. అనంతరం హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్. మాట్లాడుతూ మాదిగ సామాజిక హక్కుల సాధన కోసం, దండోరా ఉద్యమం నిరంతరం పోరాట పథంలో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన విషయంలో స్పష్టమైన పోరాటం చేసి వాటిని సాధించుకోవడం జరిగిందని మాదిగల హక్కులకు ఎక్కడ నష్టం జరిగిన వివిధ రకాల పద్ధతులలో మాదిగ హక్కుల దండోరా తన గళాన్ని గట్టిగా వినిపిస్తూ వస్తుందన్నారు. మాదిగల సంక్షేమం సామాజిక న్యాయం సమాన అవకాశాలు సాధన వంటి అంశాలపై ఉద్యమం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. రాజ్యాంగ బద్ద హక్కుల పరిరక్షణలో యువత కీలక పాత్ర



పోషించాలని పిలుపునిచ్చారు. మాదిగ హక్కుల దండోరా 6వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా, ఉద్యమ స్ఫూర్తితో జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు ఉద్యమ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. మాదిగ హక్కుల దండోరా ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మరింత విస్తృతంగా నిర్వహిస్తూ హక్కుల సాధన దిశగా పోరాటాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు దొడ్డే శ్రీకాంత్, దొడ్డే రాజు, దొడ్డే దిలీప్, దొడ్డే అరుణ్ కుమార్, శనిగరపు అజయ్ కుమార్, అభిరామ్, వీరెల్లి శ్రీమాన్ , నరేష్, వీరల్లి సమ్మయ్య, కోల రాజు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట ఎఫ్ పి ఓ కి రాష్ట్ర స్థాయి గుర్తింపు

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;** జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కొనసాగుతున్న జమ్మికుంట రైతు ప్రగతి ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘానికి 2025 సంవత్సరానికి జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్సిడిసి), భారత ప్రభుత్వం నుండి తెలంగాణ



రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి కో ఆపరేటివ్ ఎక్స్ లెన్స్, మెరిట్ 2025 అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డును 26.02.2026 రోజున హైదరాబాద్ లోని టిజీసిఏబి ఆఫీస్ నందు వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి సురేంద్రమోహన్ చేతుల మీదుగా అవార్డును జమ్మికుంట ఎఫ్ పి ఓ ప్రెసిడెంట్ ఎస్ మహేందర్, డైరెక్టర్లు ఈ రామరావు, టి సంజీవ రావు సీఈవో సాగర్ అందుకున్నారు. జమ్మికుంట ఎఫ్ పి ఓ 2021, నవంబర్ నెలలో రిజిస్ట్రేషన్ జరిగి, ప్రస్తుతం 750 మంది రైతుల సభ్యత్వంతో ఇన్ పుట్, ఔట్ పుట్ బిజినెస్ కొనసాగుతుంది. వీటితో పాటుగా కెవికె వారి సహకారంతో రైతులకు ఖర్చు తగ్గించే వ్యవసాయ పద్ధతులు, సేంద్రియ వ్యవస్నాయ, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ వంటి అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ అవార్డు అందుకున్న సందర్భంగా జమ్మికుంట ఎఫ్ పి ఓ లను జిఎన్ఎన్ఎస్, కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి పి విజయ్ గోపాల్ రెడ్డి, కెవికె సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్ రావు అభినందించారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో నూతన భవన నిర్మాణానికి భూమి పూజ

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;** జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం నూతన భవన నిర్మాణానికి భూమి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ముఖ్య



అతిథిగా హాజరై భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి జావేద్ కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, దిడ్డి కోమల, ఒగ్గు రమేష్, కొలుగూరి సురేష్, చింతల శ్రీనివాస్, కొలకాని రాజకుమారిరాజు, గుర్రం కావ్య పరశురాములు, శ్రీ సరస్వతీ విద్యాప్నీఠ జిల్లా కార్యదర్శి తేల్ల రాజమోళి, ప్రముఖ నేత్రవైద్య నిపులు డాక్టర్ చిట్టీరెడ్డి శ్రీనివాస రెడ్డి, డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, పాఠశాల వ్యవస్థాపక ప్రధానాచార్యులు పూజారి సాంబయ్య, సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రబంధకారిణి ఉపాధ్యక్షులు పాకాల రవీందర్ రెడ్డి, కార్యదర్శి దాసరి రవీందర్ మామిడి ఐలయ్య, సభ్యులు బుర్ర శివయ్య, శ్రీమన్నారాయణ కేతిపల్లి మాధవ రెడ్డి దొంతుల రాజకుమార్, రావికంటి నీలకంఠం, గార్రెపల్లి నిరుపమ పాఠశాల ప్రధానాచార్యులు గుడి కందుల సుదర్శన్, పురోహితులు ఎలుపాక ప్రసాద్ శర్మ, పూర్వ విద్యార్థులు పూర్వా చార్యులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

# నవగ్రహ, నాగదేవత 12వ వార్షికోత్సవ వేడుకలు

కన్నుల పండుగగా ఉత్సవాలు..



**కమలాపూర్: ప్రభాత వార్త.** కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో శ్రీ రామకృష్ణ పరమహంస దేవాలయం నందు, నవగ్రహ, నాగదేవత 12వ వార్షికోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. గత 12 సంవత్సరాల క్రితం ప్రతిష్టించిన నవగ్రహ, నాగదేవత విగ్రహాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవతా మూర్తుల ఆశీస్సులు పొందారు. గణపతి పూజ, పుణ్యాఃహచనం, దీక్షాధారణ, అంకురారోహణం, యోగశాల ప్రవేశం, నవగ్రహ వాస్తు, యోగిని, క్షేత్రపాలక సర్వతోభద్ర మండపారాధనలు, మూల మంత్ర హోమాలు, జలాధివాసం హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ ఉత్సవాల్లో భాగంగా దేవాలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో, సర్పంచ్ వనజ కళాధర్, గురువులు, శిష్యులు, లక్ష్మీదేవి, రామదాసు, నరేందర్ దాసు, భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, నవగ్రహ మరియు నాగదేవతల ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ ప్రజలకు, భక్తులకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# సి పి, ఎ సి పి,సి ఐ లకు నోటీసులు జారీ.

**వీణ వంక,ప్రభాత వార్త:** వీణ వంక మండల కేంద్రములో గత నెల లో జరిగిన సమ్మక్క సారలమ్మ జాతర లో వీణ వంక గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన పై పోలీసులు ఆమె జరిగిన అన్యాయంపై గత 20రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు, ఎ సి పి,సి ఐ లకు ఎస్సీ కమిషన్ నోటీసులు జారీ చేసింది.

# ఆగిన తార్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని గ్రామస్థుల ధర్నా



**వీణ వంక,ప్రభాత వార్త:** వీణ వంక మండలం లోని కోర్కల్, శ్రీరాముల పేట గ్రామాల మధ్య ఆగిన తార్ రోడ్డు ను పూర్తి చేయాలని శుక్రవారం అదే గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ పూ దరి రమ్యతో పాటు గ్రామస్థులు పథాన రహదారిపై బైఠాయించి ధర్నా రాస్తా రోకో కు దిగారు. దీంతో ఇరు వైపుల వాహనాలు నిలిచి పోవడంతో సమాచారమందుకొన్న పోలీస్ లు సంఘటన స్థలానికి చేరుకొని కాంట్రాక్టర్ తో మాట్లాడుతామని వారిని వారింప జేసీ ధర్నా ను విరమింప చేశారు.

# డ్రైవర్ల ఆరోగ్యం,ప్రమాదాల నివారణే లక్ష్యం

## సిఐ సుబ్బారెడ్డి

సుల్తానాబాద్,ప్రభాతవార్త:

డ్రైవర్ల ఆరోగ్యం,ప్రమాదాల నివారణే లక్ష్యం అని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి అన్నారు.సజీవంగా చేరుకోండి రోడ్డు భద్రతా ప్రచారంలో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలోని శాంతినగర్ ప్రాంతంలో లారీ,వ్యాన్ ఓనర్ డ్రైవర్స్ అసోసియేషన్ లోసుల్తానాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు.డ్రైవర్ల ఆరోగ్య పరిరక్షణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సుల్తానాబాద్ సీఐ మాట్లాడుతూ, వాహనాలు నడిపే సమయంలో స్పష్టమైన చూపు ఎంతో అవసరమని, కంటి సమస్యల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. డ్రైవర్లు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ముఖ్యంగా కంటి పరీక్షలను నిరక్ష్యం చేయవద్దని ఆయన సూచించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, వేగ నియంత్రణతో వాహనాలు నడపాలని హితవు పలికారు.ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ సహకారంతో అనుభవజ్ఞులైన వైద్యుల ద్వారా డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, చూపులో సమస్యలు ఉన్న వారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ద్వారా



అనేక మంది లారీ డ్రైవర్లు లబ్ధి పొందారు. కొందరు డ్రైవర్లు మాట్లాడుతూ, ఇలాంటి శిబిరాలు తమ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపేందుకు ఉపయోగపడుతున్నాయని, ప్రమాదాల నివారణకు దోహదపడుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు చంద్రకుమార్, అశోక్ రెడ్డి, లారీ ఓనర్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కంకణాల తిరుపతి, లైన్స్ క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమలరావు, సతీష్, సుధీర్ రావు, గుర్రం కనక భూషణం, రాజిరెడ్డి, రమేష్, గుర్రాల శ్రీనివాస్, మోజీద్, సమీర్, రమేష్ రావు, ముజ్జు, ఈసారపు రవి, శ్యామ్, మున్నాభాయ్, శేఖర్, ఆంజనేయులు, రాములు, లైన్స్ క్లబ్ సభ్యులు రేకుర్తి కంటి వైద్య సిబ్బంది లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# కార్మిక కుటుంబాలకు రక్షిత మంచినీరు అందించాలి

## జీఎంకు వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ మందల రమా కిషన్ రెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త:

కార్మిక కుటుంబాలకు సురక్షిత తాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ మందల రమా కిషన్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్‌ను కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎనిమిదో కాలనీలో కార్మికులకు సరఫరా చేస్తున్న తాగునీటిలో అంతరాయం కలుగుతోందని తెలిపారు. కొన్నిచోట్ల దుర్గంధభరితమైన డ్రైనేజీ నీరు కలిసిపోవడంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే 16వ డివిజన్‌లో ఉన్న బోర్‌వెల్‌లను తక్షణమే మరమ్మతులు చేయించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఉగాది పండుగ సందర్భంగా 8వ కాలనీ మరియు పరిసర ప్రాంత ప్రజలు పోచమ్మ తల్లికి



బోనాలు సమర్పించే కార్యక్రమం నిర్వహించనున్నందున, 16వ డివిజన్ పరిధిలోని పోచమ్మ తల్లి ఆలయ ప్రహరీ గోడ మరమ్మతులు చేసి సున్నం వేయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయాలపై స్పందించిన జీఎం సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కటకం సతీష్, ఆకుల నవీన్, అవనిగంటి శ్రావణ్, గుమ్మడి రామ్ చరణ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## మేయర్‌కి అభినందనలు

గోదావరి ఖని, ప్రభాత వార్త:



రామగుండం కార్పొరేషన్ నూతనంగా ఎన్నికైన మేయర్ మహంకాళి స్వామిని శుక్రవారం వీ ఫర్ క్రైస్ట్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు దేవవర కుమార్ ఆధ్వర్యంలో కొమురయ్య, సతీష్, శ్రీనివాస్ తదితరులు మేయర్‌ను కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. నగరాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.మేయర్ మహంకాళి స్వామి కృతజ్ఞతలు తెలియజేసి, ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు వేదిక భవనంలో గత ఐదు రోజులుగా కొనసాగుతున్న రెండో విడత వార్డు సభ్యుల శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. ముగింపు వేడుకల్లో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు ఎంపీడీవో శ్రీనివాస్, బ్రాహ్మణపల్లి సర్పంచ్ మేకల రాజారాణి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఐదు రోజుల పాటు వార్డు సభ్యులకు వారి విధులు, బాధ్యతలు మరియు పంచాయతీరాజ్ చట్టాలపై సమగ్రంగా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అభివద్ధి పనుల్లో వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు, వివిధ గ్రామాల ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మార్చి 1న కరీంనగర్ ఎస్సీ స్టడీ సర్కిల్

# ప్రవేశ పరీక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం మరియు ఎస్సీ అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించే ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సు ప్రవేశ పరీక్షను మార్చి 1వ తేదీ (ఆదివారం) నిర్వహించనున్నట్లు ఎస్సీ అభివద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఏం. నాగైలేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. కరీంనగర్ మరియు పెద్దపల్లి జిల్లాల నుండి దరఖాస్తు చేసుకున్న 532 మంది అభ్యర్థులు వెబ్‌సైట్ ద్వారా తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసే సమయంలో అడిగిన నాలుగు వివరాలలో ఏవైనా రెండింటిని మాత్రమే నమోదు చేయాలని, అన్ని వివరాలు నింపితే హాల్‌టికెట్ డౌన్‌లోడ్ కాదని స్పష్టం చేశారు. అభ్యర్థులు పరీక్షకు అరగంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, ఇతర వివరాల కోసం ఎస్సీ స్టడీ సర్కిల్ గౌరవ సంచాలకులు బండ శ్రీనివాస్ (9885218053)ను సంప్రదించాలని కోరారు.

# పెద్దపల్లి వార్త

## కాసులపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

సర్పంచ్ గద్దల రాజశేఖర్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, కాసులపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సర్పంచ్ గద్దల రాజశేఖర్ అన్నారు. శుక్రవారం నిర్వహించిన 'ఫ్రైడే డ్రై డే' కార్యక్రమంలో భాగంగా ప్రజలు నీటి ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకురాగా,తక్షణమే స్పందించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా పైప్‌లైన్ లీకేజీలను యుద్ధప్రతిపాదికన మరమ్మత్తు చేయించి, నిరంతర సరఫరాకు ఆటంకం లేకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలకవర్గం మొత్తం కలిసికట్టుగా పనిచేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కష్టంతో కాదు..ఇష్టంతో చదవాలి

-మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ఉచిత పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య హాజరై మాట్లాడారు.విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితేనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని పేర్కొన్నారు. గత సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణత సాధించామని గుర్తు చేస్తూ, ఈసారి కూడా ప్రతి విద్యార్థి విజయవంతం కావాలని ఆకాంక్షించారు.యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

నూతన బోర్వెల్ పనులు ప్రారంభించిన సర్పంచ్

హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలోని, స్థానిక హౌసింగ్ కాలనీలో బోర్ పంపు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి నీటిని అందించారు.వేసవికాలంలో ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ నరేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గవర్గ 12వ వార్డు సభ్యులు విజయగిరి సదాశివ చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్, సొతకారి రవీందర్, సొతకారి కుమార్, గిరుగుల మొగిలి, జునుగరి దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో విసుగు చెంది బిఆర్ఎస్ లో చేరికలు

మల్యాల/ ప్రభాతవార్త



రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు, పథకాల వైఫల్యాలతో ఆ పార్టీపై విసుగు చెంది బిఆర్ఎస్ లో చేరుతున్నారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అన్నారు, శుక్రవారం మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు మండల పార్టీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారికి ఆయన గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విఫలమైందని, రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని, పార్టీ కోసం అధికారం రావడం లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు, కార్యక్రమంలో ఓబులాపూర్ కు చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ అల్లూరి అనిల్ రెడ్డి, గ్రామ నాయకులు పొన్నం మల్లేశం గౌడ్, బోసి గంగాధర్, కట్కూరి అరుణ్, రమేష్ పాల్గొన్నారు

## వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

రామడుగు, ప్రభాతవార్త,:



రామడుగు మండలం వెలిచాల గ్రామంలోని స్వయంభు స్తంభాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ వీర్ల ప్రభాకర్ రావు సరోజన, గ్రామ సర్పంచ్, వీర్ల నర్సింగరావు ,మాజీ సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నప్రాసనధావితరణ నిర్వహించారు.

## ఆయిల్ ఫామ్ సాగుకు సర్పంచులు ప్రోత్సహించాలి

**జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్యాం ప్రసాద్**

మల్యాల /ప్రభాతవార్త



వన్యప్రాణులు, కోతుల బెడద లేనటువంటి ఆయిల్ ఫామ్ సాగుకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు రైతులను ప్రోత్సహించాలని జగిత్యాల జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్యాం ప్రసాద్ కోరారు, శనివారం మల్యాల మండలం నూకపల్లి అర్బన్ కాలనీలోని న్యాక్ సెంటర్లో నిర్వహిస్తున్న సర్పంచుల శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు, ప్రభుత్వం ఆయిల్ తోటల పెంపకానికి అత్యధికంగా ప్రాధాన్యత కల్పిస్తూ రాయితీలు అందిస్తుందని, ఈ పంట సాగుకు ఎటువంటి మార్కెటింగ్ ,కోతులు , వన్యప్రాణుల బెడద లేదని, గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించి ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచి రైతులకు అధిక లాభాలు తెప్పించేందుకు సర్పంచులు ప్రోత్సహించాలని ఆయన కోరారు, కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి, వెల్గటూర్, పెగడపల్లి, ధర్మపురి గ్రామాల సర్పంచులు తోపాటు ఉద్యాన విస్తీర్ణ అధికారి నిమ్మ అనిల్ పాల్గొన్నారు,

## విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలి

**ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి**

మల్యాల /ప్రభాతవార్త



విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆల్ఫోర్స్ పాఠశాల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు, శుక్రవారం మల్యాల క్రాస్ రోడ్డు సమీపంలో గల ఆల్ ఫోర్స్ పాఠశాలలో 9,10 తర్వాత విద్యార్థులకు సారంగ్ పేరుతో ఆత్మీయ వేడుకలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, నేటి కోటి ప్రపంచంలో ఉన్నత స్థాయికి రావాలంటే జీవితంలో ప్రతి విద్యార్థి క్రమశిక్షణను అలవర్చుకోవాలని తల్లిదండ్రులను ఉపాధ్యాయుల పట్ల గౌరవం కలిగి ఉండాలన్నారు, ఈ సందర్భంగా విద్యార్థులు పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి, విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు, కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పంటలు ఎండిపోతున్న పట్టించుకునే నాథుడే లేడు..

**చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

గంగాధర,ప్రభాత వార్త :



బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ళ పాటు సకాలంలో నీళ్లు, యూరియా, రైతు బందు కోసం ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులు ఉన్నారని,ఎండలు ముదిరి పంటలు ఎండిపోయి, రైతులు ఆందోళన చెందుతున్న నీళ్లు ఇచ్చి ఆదుకోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డ గా వ్యవహరిస్తుందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆరోపించారు.గంగాధర మండలం గోపాల్ రావ్ పల్లి గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించి, పరిశీలించారు. చొప్పదండి నియోజకవర్గం లో అనేక ప్రాంతాలలో సకాలంలో నీళ్లు అందక పంటలు ఎండిపోతున్నాయని,రైతులు ఆందోళన చెందుతున్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.నారాయణపూర్ కుడి కాల్వ పనులు మా బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేశామని,దానిద్వారా, ఆ పరివాహక ప్రాంత రైతులకు నీళ్ల ఇచ్చే సోయి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.నారాయణపూర్ రిజర్వాయర్ ద్వారా కొండాపూర్ మైసమ్మ చెరువు నింపి డి4 కాలువ ద్వారా ఈ ప్రాంత రైతులకు నీళ్ల ఇవ్వాలని,ఎండిపోయిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.మొన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో రైతుబంధు అంశంపై నిర్ణయం తీసుకుంటారని రైతులు ఎంతో ఆశగా ఎదురు చూశారు.కానీ వారికి మొండి చేయి చూపించారు.ఇప్పటివరకు మూడు దఫాలుగా మీరు ఎగ్గొట్టిన రైతుబంధు 27 వేల కోట్లు అని,సకాలంలో ఎండిపోయిన పంటపొలా లకు ఎకరానా 25000వేల చొప్పున నష్ట పరిహారం అందించి, నీళ్ల ఇచ్చి, రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో రైతులతో కలసి వారి పక్షాన రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## గడ్డం మరియమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

గంగాధర ప్రభాతవార్త:



చొప్పదండి నియోజక వర్గం మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అత్తమ్మ గడ్డం మరియమ్మ ఇటీవల మృతి చెందగా, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ శుక్రవారం గంగాధర మండల కేంద్రంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. గడ్డం మరియమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



# చొప్పదండి వార్త

## అంగన్ వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**సిడిపిఓ నర్సింగా రాణి**

చొప్పదండి ప్రభాతవార్త:



అర్హులైన వారు అంగన్ వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ నర్సింగరాణి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని గాంధీనగర్ అంగన్ వాడి కేంద్రంలో శుక్రవారం సభ సందర్భంగా శ్రీమంతాలు అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించి మాట్లాడారు పౌష్టికాహారం తీసుకుంటేనే ఎదుగుదల ఉంటుందని అన్నారు అంగన్వాడీలలో అందించే పౌష్టికాహారం వల్ల పెరుగుదల ఉంటుందని పేర్కొన్నారు చిన్న పిల్లలను తప్పకుండా అంగన్వాడీలకు పంపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సంతోషిని మస్రత్ అంగన్వాడి ఉపాధ్యాయులు సిబ్బంది పలువురు మహిళలు పాల్గొన్నారు

## పెద్ద కుర్మపల్లిలో శుక్రవారం సభ

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని పెద్ద కురుమ పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గ్రామ సర్పంచ్ మా ఊరం సుగుణ అధ్యక్షతన శుక్రవారం సభ నిర్వహించారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ గంగాధర ప్రాజెక్టు సిడిపిఓ నర్సింగరాణి మాట్లాడుతూ అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని కోరారు అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలను అన్నప్రాసనను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోషిని అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పట్టణ అభివృద్ధికి సహకరిస్తానన్న కేంద్రమంత్రి బండి సంజయ్

**బిజెపి కౌన్సిలర్లు**

చొప్పదండి ప్రభాతవార్త:



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొప్పదండి పట్టణ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపినట్లు చొప్పదండి పురపాలక సంఘం మూడో వార్డు సభ్యులు చిల్ల అర్చన శ్రావణ్ కుమార్ 8వ వార్డు పురపాలక సంఘం సభ్యులు రాజన్నల రాజు 13వ వార్డు పురపాలక సంఘం సభ్యులు జిట్ట మంగ కుమారులు తెలిపారు ఈ మేరకు శుక్రవారం కేంద్రమంత్రి నివాసంలో వారు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి చొప్పదండి సమస్యలను కేంద్ర మంత్రులకి విన్నవించారు వారు విన్నవించిన సమస్యలకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు కౌన్సిలర్లు పేర్కొన్నారు కేంద్రం నిధులతో పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు వారు పురపాలక సంఘం సభ్యులుగా గెలిచినందుకు ప్రత్యేకంగా అభినందించారు

# తెలంగాణ విద్యా కమిషన్ నివేదిక సిఫార్సులు అశాస్త్రీయమైనవి

### డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డి

చందుర్తి, ప్రభాతవార్త:

తెలంగాణ విద్యా కమిషన్ ఎంతో ఆర్భాటంగా వెలువరించిన నివేదిక సిఫార్సులు చాలా అశ్యాస్త్రయంగా,ఆపేక్షకంగా ఉన్నాయని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి అన్నారు. చందుర్తిమండలం ఎన్గల్ గ్రామంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన డిటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశంకు జిల్లా అధ్యక్షులు ఆవురం సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వైద్యుల రాజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మట్లాడుతూ విద్యా కమిషన్ గ్రామీణ వాస్తవ పరిస్థితులను గమనంలోకి తీసుకోకుండా విద్యావేత్తల ఉపాధ్యాయ సంఘంల సూచనలకు పరిగణలోకి తీసుకోకుండా రాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా ఉన్న పాఠశాలను కుదిస్తూ మండలంలో నాలుగు ఫౌండేషన్ స్కూల్లో పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తంగా 4284 పాఠశాలలు మాత్రమే ఉనికిలో ఉండే విధంగా చేయడం సరైంది కాదన్నారు. విద్యను కేంద్రీకరణ చేయడం వాంఛనీయం కాదని ఉద్ఘాటించారు. అలాగే పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్ విద్యను విలీనం చేయడం ద్వారా ఆశించిన



ఫలితాలు రావు, విద్యా కమిషన్ ఉపాధ్యాయుల పదోన్నతులు సీనియార్టీలు కాకుండా పర్ఫామెన్స్ ప్రతిపాదికగా ఇవ్వాలనడం విద్యాశాఖ నిర్వహించే పరీక్షలు ఉత్తీర్ణులు కాకుంటే డిస్మిస్ చేస్తాననడం సరైనది కాదన్నారు. ఉపాధ్యాయులు పొందే వేతనాలను హేతుబద్ధీకరించాలన్నారు. డిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘుశంకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా కమిషన్ చేసిన సిఫారసులు ప్రభుత్వ పాఠశాలను కుదించి ప్రైవేటు విద్యను ప్రోత్సహించేలా ఉందని అన్నారు. ఈ సమావేశంలో వంగ తిరుపతి, ఈగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాద్ చంద్రశేఖర్ వర్ధంతి

చందుర్తి, ప్రభాతవార్త

చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ మాట్లాడుతూ ఆజాద్ చంద్రశేఖర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, న్యాతరి నాగమణి, చింతల హరిప్మ, ఎగోళం మాధవి, యాస నవ్య విద్యార్థులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థుల భాగస్వామ్యం అవసరం

**- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**- ఎఎస్పీ రుత్విక్ సాయి**

వేములవాడ, ప్రభాతవార్త:




రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థుల భాగస్వామ్యం అవసరమని వేములవాడ ఎఎస్పీ రుత్విక్ సాయి విద్యార్థులకు పిలుపునిచ్చారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అగ్రహారం వద్ద గల కె కన్వెన్షన్ హాల్‌లో జెఎన్‌టియుహెచ్‌యు, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవడం వలన రోడ్డు ప్రమాదాలు



నివారించవచ్చన్నారు. ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాలకు తీవ్ర నష్టం కలిగిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు విస్తరిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళల భద్రత కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ వేధింపులపై కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళలు, విద్యార్థులు ఎలాంటి వేధింపులకు గురైన నిర్భయంగా జిల్లా షీ టీం నెంబర్ 8712656425కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఆర్ఐ సురేష్, ఎస్ఐలు రామ్మోహన్, రాజు, షీ టీమ్ ఎఎస్ఐ ప్రమీల, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

# అక్రమంగా నిర్మిస్తున్న భవన నిర్మాణపు పనుల పరిశీలన

రుద్రంగి ప్రభాత వార్త :

రుద్రంగి గ్రామపంచాయతీకి సంబందించిన స్థలంలో కొందరు ప్రయివేటు వ్యక్తులు అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ రాష్ట్ర అధ్యక్షులు మ్యాకల చంద్రశేఖర యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ అభివృద్ధి అవసరాల కోసం గతంలో 1999 సంవత్సరంలో మండల రెవెన్యూ తహశీల్దార్ మరియు గ్రామ పాలకవర్గం పంచనామా జరిపి ఇచ్చిన స్థలం సర్వే నంబర్ 428/2/3/4 గల మొత్తం ఎకరం 32 గుంటల భూమిని అప్పటి గ్రామపంచాయతీ కి ఇవ్వడం జరిగిందని ఇప్పుడు అట్టి స్థలంలో ప్రయివేటు వ్యక్తులు దర్జాగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. గతంలో హై కోర్టు ఇచ్చిన తీర్పుతో ఆగిపోయిన అక్రమ కట్టడం ఇప్పుడు ఎవరి అండదండలతో నిర్మిస్తున్నారో గ్రామ ప్రజలకు చెప్పాలని అధికారులను కోరారు. ప్రభుత్వ భూములను రక్షించుకుంటేనే గ్రామ అభివృద్ధి ముందుకు వెళ్తుందని అందుకే మేము వచ్చి మాట్లాడడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా అక్రమ కట్టడాలు భూ కబ్జాలు చేస్తున్న వారిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని అలాగే అక్రమ స్థలాన్ని అమ్మిన వారిపై చర్యలు తీసుకొని అతనికి న్యాయం జరిగేలా చూడాలని స్థానిక ఎమ్మెల్యే ను కోరారు.కొనెటపుడు గ్రామపంచాయితీ భూమి అని చెప్పలేరుభాదితుడు గడ్డం శంకర్‌తనకు భూమి అమ్మినప్పుడు ఇది గ్రామ పంచాయతీ స్థలం అని చెప్పకుండా రిజిస్ట్రేషన్ చేసారని అందుకే కొనుగోలు చేసి నిర్మాణం చేపట్టామని ఇప్పుడు అన్ని విధాలుగా నష్టపోతున్ననాని నాకు పార్టీలతో సంబంధం లేదని లిబరేషన్ ఫ్రంట్ నాయకులతో ఆయన మొరపెట్టుకున్నాడు. గ్రామ పంచాయితీ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసి అమ్మిన వ్యక్తులపై, మధ్య వ్యర్థులపై అధికారులు చర్యలు తీసుకొని అమాయక బాధితులకు న్యాయం చేయాలని లిబరేషన్ ఫ్రంట్ నాయకులు డిమాండ్ చేశారు.






## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏఎస్పి

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం ఏఎస్పి చంద్రయ్య తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలో వసతులను పరిశీలించారు. విద్యార్థులకు డెస్కులు, మంచినీటి, ఫ్యాన్లు అన్ని వసతులు ఉన్నాయ అని చీఫ్ సూపరింటెండెంట్ మోహన్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు, కనీస వసతుల కల్పనను పరిశీలించారు. ఆయన వెంట చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ డే

ప్రభాతవార్త కోనరావుపేట:



సైన్స్‌డే సందర్భంగా విద్యార్థులు చేసిన వివిధ రకాల సైన్స్ ప్రయోగాలు పలువురుని ఆకట్టుకున్నాయి. కోనరావుపేట పీఎంశ్రీ ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం సైన్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజేశం మాట్లాడుతూ సైన్స్ డే సందర్భంగా విద్యార్థుల ఆలోచన శక్తి పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అజ్మీర మదన్ లాల్, స్కూల్ కాంప్లెక్స్‌లో పిల్లలు అనేక రకాలైన సైన్స్ ఎక్సిబిట్ లను తయారు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విజయ్‌భాస్కర్. రాము వెంకటేష్, సంజీవ్,శృతి, అనూష పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రంలో కలెక్టర్ తనిఖీ

వేములవాడ, ప్రభాతవార్త:



ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. వేములవాడలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రంలో శుక్రవారం కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేపట్టారు. విద్యార్థుల హాజరు, కనీస వసతుల కల్పనను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. పరిశీలనలో తహాశీల్దార్ జయంత్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

## మార్చి 3న భీమన్న ఆలయం మూసివేత

వేములవాడ, ప్రభాతవార్త:

మార్చి 3న మంగళవారం ఉదయం 6:15 నుంచి రాత్రి 7:15 వరకు చంద్ర గహణం సంభవిస్తుండగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంను మూసివేయనున్నట్లు ఈఓ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రహణం విడిచిన తరువాత రాత్రి 7:15 నిమిషాలకు పుణ్యాహవచనం చేసి దేవాలయం అంతటా సంప్రోక్షణ జరిపి, తర్వాత ప్రదోష పూజ, మహానివేదన కార్యక్రమాలు, అనంతరం దర్శనాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

మంథని వార్త



# ప్రతి పౌరుడు బాధ్యతగా మెలగాలి

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## మంథని సీఐ రాజు

మంథని ప్రభాతవార్త:

ప్రతి పౌరుడు బాధ్యతతో ఉండాలని ఆపద సమయంలో ఎదుటివారికి సహాయపడే విధానం తమ ప్రవర్తన ఉండాలని సమాజం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని మంథని సీఐ రాజు అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ఆరైవు అలైవ్ కార్యక్రమంలో భాగంగా మంథని డివిజన్ లోని డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు చేపించడంతో పాటు వారికి కళ్ళజోళ్ళు సైతం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంథని సిఐ రాజు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా మెలగాలని తోటి వారికి సాయపడేలాగా ఉండాలన్నారు. ఆపత్కాలంలో ఎవరైనా ఉంటే వారికి సాయపడటం వల్ల మంచి జరుగుతుందని గాయపడ్డ వారికి మేలు చేసిన వారు అవుతారని అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని గోల్డెన్ టైంలో ఆసుపత్రిలో చేర్పిస్తే చేర్పించిన వారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకం సైతం అందించేలాగా చూస్తామన్నారు. ప్రభుత్వాలు దీనికోసం ప్రత్యేకంగా నిధులు ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల



ఎంతోమంది తమ ప్రాణాలను కోల్పోవడంతో తమ కుటుంబాలు సైతం రోడ్డున పడ్డాయని వివరించారు. వాహనదారులు సైతం వాహనాలు నడిపే సమయంలో మద్యం సేవించి నడపవద్దని దీనివలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక డ్రైవ్ ను చేపట్టడం జరిగిందని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ముఖ్యంగా యువత మరింత బాధ్యతగా మెలగాలన్నారు .సమాజం పట్ల గౌరవం పెంచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లలను చదివిస్తున్న క్రమంలో పిల్లలు చెడు అలవాట్లకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడంతో తల్లిదండ్రులు తీవ్ర మనోవేదన గురై ఇబ్బందులు పడుతున్నా విషయాన్ని యువత గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంథని, ముత్తారం, రామగిరి ఎస్సైలు సాగర్, రవి కుమార్,శ్రీనివాస్ లతో పాటు డ్రైవర్లు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మహిళలు ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి :ఏపిఎం పద్మ

రామగిరి ప్రభాతవార్త



మహిళలు ఆర్థికంగా బలపడేందుకు ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపిఎం పద్మ అన్నారు. శుక్రవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ఆల్ఫా, ఎన్జీవో మరియు సేర్ఫ్, సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ రేండ్ల శారద తో కలసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మహిళల సాధికారతే ముఖ్య ధ్యేయంగా చేపట్టిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు రెండో బ్యాచ్ లో 50 మంది మహిళలు శిక్షణ నేర్చుకోవడం జరుగుతుందని, దీంతో మహిళల జీవనోపాధికి ఎంతగానో,దోహదపడతాయని, దీంతో ఆర్థికంగా మరింత బలపడతారని కావున కుట్టు మిషన్ శిక్షణ తరగతులు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఏపీఎం నూతన గ్రామ మహిళ సర్పంచ్ గా ఎన్నికైన రేండ్ల శారద ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ బి. శ్రీధర్, రేష్మ, వివోఏలు కనకలక్ష్మి ,స్వప్న, శిక్షకులు రమ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో నీటి ఇబ్బందులు లేకుండా చూస్తాం

## సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్

మంథని రూరల్ ప్రభాతవార్త :

ఎండాకాలం ప్రారంభం కావడంతో గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎక్లాస్పూర్ గ్రామ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం గ్రామంలోని మొదటి వార్డులో నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను గుర్తించి, వారికి తక్షణ ఉపశమనం కలిగేలా ప్రత్యేకంగా సింగిల్ ఫేజ్ మోటార్ ఏర్పాటు చేసి నీటి సరఫరా ప్రారంభించారు.మొదటి వార్డులోని కొన్ని కుటుంబాలకు మిషన్ భగీరథ నీరు అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సమస్యను పరిష్కరించినట్లు సర్పంచ్ తెలిపారు. ఎండాకాలంలో గ్రామ ప్రజలు నీటి కొరతతో ఇబ్బంది పడకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో పనిచేస్తామని ఆమె పేర్కొన్నారు.గ్రామంలో ఎలాంటి సమస్యలైనా తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ హామీ



ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హేమలత, మొదటి వార్డు సభ్యురాలు బండి లావణ్య శంకర్, వార్డు సభ్యులు పంచిక దేవేందర్, నాయకులు బర్ల సురేందర్, రాదండి రాజనర్సు, పెంద్రు ప్రభాకర్ రెడ్డి, సిద్ధం తిరుపతి, సిద్ధం శ్రీనివాస్, రవి, సిద్ధం రాజు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిని కించ పర్చేలా ఉన్న విద్యా కమిషన్ రిపోర్ట్

మంథని ప్రభాతవార్త:



ఉపాధ్యాయ వృత్తిని విద్యా వ్యవస్థను కించపరిచేలా విద్యా కమిషన్ రిపోర్ట్ ఇవ్వడం తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పిఆర్టియు రాష్ట్ర కన్వీనర్ కర్రు సురేష్ పేర్కొన్నారు. పునఃనిర్మాణ కమిటీపూర్తి అవగాహన లోపం,ఉపాధ్యాయ వృత్తి పట్ల కుంచిత స్వభావంతో ప్రభుత్వానికి సమర్పించిన విద్యా కమిషన్ రిపోర్ట్ ను ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు ,ఉపాధ్యాయ వృత్తిని ఆర్థిక దృక్కోణం లో చూడడం దురదృష్టకరమని నైతిక విలువలని పెంపొందించి మానవ వనరులను అభివృద్ధి చేసి దేశ నిర్మాణం లో కీలక పాత్ర పోషించే ఉపాధ్యాయ వృత్తిని కార్పొరేటు ఉద్యోగిల చూడడం,జీతాలు ఎక్కువని,ప్రమోషన్లు ఇవ్వొద్దని,ఉపాధ్యాయ నియామకాల్లో క్షేత్ర స్థాయిలో సాధ్యం కాని ప్రతిపాదనలు చూస్తుంటే ఎంతటి అవగాహన రాహిత్యంతో తయారు చేసిన రిపోర్ట్ అనేది తెలుస్తుంది అన్నారు. నిర్మాణాత్మక ఆలోచనలతో కాకుండా విమర్శనాత్మకంగా కమిషన్ కు సంబంధం లేని విషయాలను ప్రస్తావించి,ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న ఈ విద్యా కమిషన్ రిపోర్ట్ ను వెంటనే రద్దు చేసి,ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై సూచనలను క్షేత్ర స్థాయిలో అనుభవం ఉన్న సీనియర్ ఉపాధ్యాయుల నుండి,మేధావుల నుండి సేకరించాలని ఆయన కోరారు.

# మంథని జేఎన్టీయూలో సాంకేతిక పండుగ ఆవిష్కృత్ పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి ప్రభాతవార్త:



మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో మార్చి 6, 7 తేదీలలో జరిగే సాంకేతిక పండుగ ఆవిష్కృత్ 2026 పోస్టర్ ను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ ఆవిష్కరించారు. జూన్ 6న టెక్నికల్ ఫెస్ట్ లో భాగంగా టెక్నికల్, నాన్ టెక్నికల్ ఈవెంట్స్ నిర్వహించనున్నారు. 7న సాంస్కృతిక కార్యక్రమాలు, కళాశాల వార్షికోత్సవం జరుగుతుంది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఫ్లాష్మ్యాబ్, మ్యూజిక్, డ్యాన్సు, డ్రామా, పోయెట్రీ కార్యక్రమాలు ఉంటాయి.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, పరిపాలనాధికారి సుమన్, విద్యార్థి సమన్వయకర్తలు పి. సాయిచరణ్, వి అరవింద్, జె సాయిచరణ్, బి అజయ్, ఎల్ నరేందర్, డి భరత్, జె వర్షిత, ఎం నాగమల్లిక, కె. సమత, కె గాయత్రి, ఎ అను, సిహెచ్ సాత్విక, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి దేవాలయానికి 50 కుర్చీలు బహుకరణ

మంథని రూరల్ ప్రభాతవార్త :



మండలంలోని కన్నాల గ్రామంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి మంథని పట్టణానికి చెందిన సువర్ణ శ్రీపాద్ సోదరుడు కీర్తిశేషులు సువర్ణ శ్రీనివాస్( చిక్కు) జ్ఞాపకార్థం కన్నాల వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు రూ.22,500 విలువైన 50 కుర్చీలను బహుకరించారు. బుధవారం దేవాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన గ్రామ సర్పంచి గుడిసె గట్టయ్య యాదవ్ కు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బెల్లంకొండ పుల్లారెడ్డి పోయిల రాజయ్య రెడ్డి సంఘ అధ్యక్షుడు చిదురాల సురేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఉడత పర్వతాలు యాదవ్ రమేష్ రెడ్డి వెంకటరెడ్డి ముసుకుల విశ్వంభర్ రెడ్డి ముసుకుల జగ్గారెడ్డి ఆలయ ప్రధానార్చకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పీరీల మసీదుకు భూమి పూజ చేసిన సర్పంచ్

రామగిరి ప్రభాత వార్త:



రామగిరి మండలం నాగ పెల్లి గ్రామంలో పీరీల మసీద్ కమిటీ ఆధ్వర్యంలో పీరీల నూతన భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ శుక్రవారం భూమి పూజ చేసి కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చిట్టెంపెల్లి అనిల్ కుమార్, మసీద్ కమిటీ సభ్యులు ముజవార్ రజాక్, కాలనీ మసీద్ మొుల్ సాబ్, మాటేటి మధునయ్య, శనిగరపు తిరుమల్, పిట్టల అనిల్, నక్క హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కిట్లు

## మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

ప్రభాతవార్త, పెగడపల్లి:

ప్రమాదాల నివారణకు కాటమయ్య కిట్లు గీతా కార్మికులకు పనిచేస్తాయని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం గీత కార్మికుల శ్రేయస్సు కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాటమయ్య రక్షణ కిట్లను మండల కేంద్రంలో శుక్రవారం 96 మంది గీత కార్మికులకు పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజా ప్రభుత్వం బహుజనుల బాగు కోసం ఎల్లవేళల కృషి చేస్తుందని అన్నారు .పెగడపల్లి మండలంలో 23 గ్రామాలలో దాదాపు 18 గ్రామాల్లో గీతా కార్మికులు వృత్తిదారుల ఉన్నారని మొదటి విడత దరఖాస్తు చేసుకున్న వారందరికీ కాటమయ్యకిట్లు ఇవ్వడం జరిగిందని, మిగతా వారందరూ సంబంధిత గీత కార్మిక సంఘం అధ్యక్షులు ద్వారా తీర్మానం కాపీ చేసుకొని జగిత్యాల ప్రొఫెషనల్ సూపరెంటెంట్ గారికి అర్జీ పెట్టుకుంటే రెండో విడతలో మిగతా వారందరికీ కాటమయ్యకిట్లు పంపిణీ



చేస్తామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఒరగల అరుణ శ్రీనివాస్, ప్రొబిషనర్ ఎక్సైజ్ సర్వేశ్వరరావు , బీసీ వెల్ఫేర్ సహాయకులు దినేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్తిరెడ్డి ,డైరెక్టర్ చాట్ల విజయ భాస్కర్, కాటమకిట్లు ట్రేనర్లు అంజి గౌడ్ ,ఎక్సైజ్ సిబ్బంది మహేందర్, ఎల్లాపూర్ పెగడపల్లి నంచర్ల గీత కార్మిక సంఘం అధ్యక్షులు రఘుపతి,గంగాధర్ ,కొండ శ్రీనివాస్, లబ్ధిదారులు పాల్గొన్నారు

## రైతులకు అధిక విలువ గల పంటలపై అవగాహన

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని నంచర్ల రైతు వేదికలో రైతులకు అధిక విలువలకు గల పంటల గుర్చి మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూరైతుల ఆదాయాన్ని పెంచడం మరియు ప్రమాదాలను తగ్గించడం కోసం సంప్రదాయ పంటల నుండి అధిక విలువ గల పంటల వైపు విభిన్నీకరణకు ప్రాధాన్యం పెరుగుతుందన్నారు. కూరగాయలు, పండ్లు, పూలు, మసాలా పంటలు వంటి పంటలు మార్కెట్లో అధిక డిమాండ్ కలిగి ఉండటంతో తక్కువ విస్తీర్ణంలోనే ఎక్కువ ఆదాయం పొందవచ్చన్నారు.పంటల విభిన్నీకరణ ద్వారా వాతావరణ మార్పులు మరియు ధరల మార్పుల ప్రభావం తగ్గి



రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని , ప్రభుత్వం రైతులకు శిక్షణ మరియు సాంకేతిక సహాయం అందిస్తూ ఈ మార్పును ప్రోత్సహిస్తుందని రైతులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ రజిత,రైతులు తదితరు లు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రభాతవార్త, పెగడపల్లి:



మండలంలోని ఐతుపల్లి గ్రామంలో శుక్రవారం విద్యార్థులకు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ పై పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.తెలంగాణ ప్రభుత్వం , పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ అండ్ యాంటీ డ్రగ్స్ ప్రోగ్రాంలో భాగంగా సదస్సు నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని, మంచి వాటి కోసం సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని, హాని ట్రాప్ వలలో విద్యార్థులు పడవద్దని, డ్రగ్స్ జోలికి విద్యార్థులు పోయి జీవితాన్ని నాశనం చేసుకో వద్దని విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో అయితుపల్లి హై స్కూల్ టీచర్స్ విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం కప్ విజేతలకు మెడల్స్ అందించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

బుగ్గారం ప్రభాతవార్త :



ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సిఎం కప్ క్రీడాలలో బుగ్గారం శ్రీ గ్లోబల్ హై స్కూల్ విద్యార్థులు కిక్ బాక్సింగ్ పోటీల్లో అండర్ 13 ఇయర్స్ పాయింట్ ఫైట్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబర్చి సిల్వర్ మేడల్స్ సాధించిన జోగినిపెల్లి విశ్వక్, పరమాల అజయ్ లను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ క్యాంప్ ఆఫీస్ లో మెడల్స్ అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఎమ్మెల్యే తో పాటు కిక్ బాక్సింగ్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు ,జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ డైసో , కిక్ బాక్సింగ్ కోచ్ గణేష్ అభినందించారు.

## మండల సర్పంచులకు సన్మానం

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలో నూతనంగా ఎన్నికైన మండల సర్పంచ్ లకు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో వివి వరలక్ష్మి ఘనంగా సన్మానం చేపట్టారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల న్నారు. అనంతరం ఎంపీడీవో వరలక్ష్మికి మండల సర్పంచులు సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ఎస్.సతీష్ కుమార్ , నయాబ్ తాహసిల్దార్ సమ్మయ్య, గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## బతికపల్లి గ్రామంలో గ్రామ సభ

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని బతికపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ముంజ మహేశ్వరి మధుకర్ గౌడ్ అధ్యక్షతన గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. గ్రామసభలో గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం రాజకీయా లకతీతంగా గ్రామ ప్రజలు సహకరించాలని సర్పంచ్ మహేశ్వరి కోరారు. ఇట్టి సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మహేశ్వరి, ఉప సర్పంచ్ కస్తూరి పద్మ మల్లేశం, పంచాయతీ కార్యదర్శి నిఖిల్ రెడ్డి, వార్డు సభ్యులు కట్ల రాజు, బాలుసాని శ్రీనివాస్ గౌడ్, పెంట నాగరాణి, మామిడాల గంగ రాజేశం, ఎలగొండ వెంకటరమణ, షేక్ షకీల్, షేక్ సమీన్, చింతకుంట్ల శ్రీనివాస్, మల్యాల గంగజమున, బాల్సాని అనిల్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలుసాని శ్రీనివాస్ గౌడ్, మన్నె గంగరాజం, ఏఎన్ఎం సంధ్య అంగన్వాడీ టీచర్స్,ఆశా వర్కర్స్, ఐకెపిసిఏలు నాయకులు బాలుసాని లక్ష్మణ్ గౌడ్ ,సుంకే అంజయ్య, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని లింగాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు శుక్రవారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశెట్టి వీరేశం, పంచాయతీ కార్యదర్శి లావణ్య అంగన్వాడి టీచర్ రూప , ఆయా వసంత , ఆశ వర్కర్లు శంకరవ్వ, సుజాత పిల్లలు మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్డుపై గుంతల పూడ్చివేత

వాహనదారులకు ఊరట

గొల్లపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల–ధర్మారం ప్రధాన రహదారిపై గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో, అంబేద్కర్ సర్కిల్ వద్ద అలాగే వెనుగుమట్ల రోడ్డులో ఏర్పడిన గుంతలను శుక్రవారం ఆర్ అండ్ బి అధికారులు పూడ్చివేశారు.గతంలో మిషన్ భగీరథ పనుల సమయంలో కాంట్రాక్టర్ రోడ్డును తవ్వి అలాగే వదిలేయడంతో, గత కొన్ని సంవత్సరాలుగా రహదారిపై గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గమనించిన స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్ వెంటనే స్పందించి రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులకు సమాచారం అందించి మరమ్మతులు చేయించాలన్నారు.దీనిపై స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు శుక్రవారం రహదారిపై ఉన్న గుంతలను మరమ్మతు చేయడంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు. సమస్యను గుర్తించి పరిష్కారానికి కృషి చేసిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఆర్ అండ్ బి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు ప్రారంభం

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని 10 వ వార్డులో తరాల లక్ష్మి అనే మహిళకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా శుక్రవారం వార్డు కౌన్సి లర్ సంగి ఆనంద్ నూతన గృహ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపే దలకు ప్రభుత్వం ఇండ్లను నిర్మిస్తుందని, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ జంజీర్ కాని సువర్ణ, మాల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అంబుజ్‌ముడ్ అభయారణ్యం
# ప్రజా కోర్టు నుండి.. రాష్ట్ర ప్రజల సచివాలయం వరకు..

**ఈ చరిత్ర.. ఏ సిరాతో.. ?**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



నాటి సమకాలిన ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా అప్పటి భూస్వాములు, పెత్తందారుల అరచకాలకు, శ్రమదోపిడికి ఎదురుతిరిగిన ప్రతి వ్యక్తి ఒక ఉద్యమకారునిగా ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకుని 70ఏళ్ల క్రితం జరిగిన నక్సల్‌బరిలో పోరాటాలను స్ఫూర్తిగా తీసుకుని 50ఏళ్ల నాటి సిరిసిల్ల, జగిత్యాల దండయాత్రలకు శంఖరావం ఊది అప్పుడు విద్యార్థిలోకాన్ని రాడికల్ స్టూడెంట్ యూనియన్ (ఆర్ఎస్‌యు), రైతు కూలీ సంఘాలు (ఆర్‌వైఎల్), పీపుల్స్ వార్ పార్టీ దాని అనుబంధ సంఘాల పేరున ఎన్నో ప్రజాసంఘాలు ఏర్పాటు చేసి భూమి కోసం, భుక్తికోసం అణగారిన ప్రజల విముక్తి కోసం ప్రత్యేక్ష, పరోక్ష ప్రజాపోరాటాలు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమంతర ప్రభుత్వాలను 16రాష్ట్రాల పరిధిలోని 200పై చిలుకు జిల్లాలలో మావోయిస్టు ఉద్యమాలను ఉగ్రుతలూగించి 2001నుండి 2014 వరకు మావోయిస్టు పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తమవంతుగా ప్రత్యేక్ష, పరోక్ష మద్దతునిచ్చి మావోయిస్టు అప్పుడు ముందుకుసాగించింది. చత్తీస్‌ఘడ్ అంబుజ్‌ముడ్ దండకారణ్యంలో ఆదివాసీ ప్రజలకు అండగా నిలిచి సమాంతర ప్రభుత్వాలను నడిపించింది. అక్కడ పాఠశాలలు, పంచాయితీ భవనాలు, భూములు, ప్రజలకు పంచిపెట్టారు. అలాంటి మావోయిస్టు దండకారణ్య ఉద్యమకారులు.. అభయారణ్యంలో ప్రజాకోర్టులు నిర్వహించి, రాజకీయ నేతలకు, అధికారులకు ఆధేశాలు(హుకుం) జారీ చేసిన ఉద్యమకారులు ఇప్పుడు కాలం కలిసిరాకపోవడంతో.. కట్టె పామై కర్చినట్లు.. ఆనాడు తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం సిద్దిస్తుందని నమ్మిన మావోయిస్టు ఉద్యమకారులు పాలకప్రభుత్వాలు ఇచ్చిన పిలుపుతో ఉపాధి కల్పిస్తాం.. కేసులు ఎత్తివేస్తాం.. బుల్లెట్ వద్దు.. బ్యాలెట్ ముద్దు.. రండి కలిసిపనిచేద్దాం అన్న పిలుపుకు అక్కడ అరణ్యంలో ఉన్న విపత్కర పరిస్థితులకు దిక్కుతోచని స్థితిలో ఉద్యమకారులు దండకారణ్యం నుండి రాష్ట్రంలోని హైద్రాబాద్ నగరంలో కొత్తగా నిర్మించుకున్న ప్రజాసచివాలయాన్ని నాలుగు కోట్ల మంది ప్రజలు సందర్శించలేదు కానీ, దండకారణ్యం నుండి రెండు రోజుల క్రితం వచ్చి పోలీస్ బాస్ డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయిన మావోయిస్టు పార్టీ అగ్రనేతలు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, పుల్లూరి ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న, పోతుల కల్పన అలియాస్ సుజాతక్క, బడ్డే చోక్కారావు అలియాస్ దామోదర్, నూనె నర్సింహారెడ్డి అలియాస్ గంగన్న శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రజా సచివాలయానికి చేరుకోవడం 50 ఏళ్ల మావోయిస్టు ఉద్యమ చరిత్రలో ఇదో మైలురాయని చెప్పక తప్పదు. ప్రజల కోసం పాలకప్రభుత్వాలు రాష్ట్ర స్థాయిలో సచివాలయాన్ని ఏర్పాటు చేసి 60-80 వరకు అనేక విభాగాల శాఖలు ఏర్పాటు చేసి అక్కడ ప్రజల కోసం ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలు, ఒక్కొక్క శాఖ నుండి ఒక్కొక్క రీతిలో ఆ శాఖలో ఐఏఎస్ అధికారులు, గ్రూప్-1 అధికారులు, అపార అనుభవం కల్గిన అధికారులు, అన్ని అంతస్తులలో పాలన కొనసాగుతున్నప్పటికి ఇంక అక్కడక్కడ చిన్న చితక తప్పిదాలు జరుగుతూనే ఉంటాయి. రాష్ట్ర ముఖ్యమంత్రితో కలిసి సచివాలయాన్ని వారంత సందర్శించిన అనంతరం లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలతో రాష్ట్రంలో అభివృద్ధి కోసం తీసుకుంటున్న విజన్ ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు ప్రజాసంక్షేమంలో ప్రజలకు బాగుచేయాలన్న, మేలు చేయాలన్న ఏ సంకల్ప బలంతో అడవి బాట పట్టారో.. ఇప్పుడు అదే ప్రజల్లో ఉండి రాజ్యాంగ షరతులకు, చట్టానికి లోబడి ప్రజల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం ప్రత్యేక్షంగా ప్రజాస్వామ్య రాజకీయాల్లోకి రావాలని, ప్రజాసేవ చేసుకోవాలని రాష్ట్రంలో ఇంక మిగిలిపోయిన మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని ముఖ్యమంత్రి మరోమారు అశాభావం వ్యక్తం చేసినట్లు తెలిసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వారితో ముచ్చటించడం బుల్లెట్‌ను వదిలి ప్రజాస్వామ్య బ్యాలెట్‌వైపు రావడం హర్షనీయమన్నారు. నిజంగా ప్రజస్వామ్య చరిత్రలో ఈ అద్భుత ఘట్టం రేపు ఈ రాష్ట్ర ప్రజలు ఈ చరిత్రను ఏ సిరాతో లిఖిస్తుందో వేచి చూడాల్సిందే..

## ప్రభుత్వం వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ప్రభుత్వం వైద్యరంగం పై ప్రత్యేక దృష్టి పెట్టి రోగులకు అధునాతన వైద్య సౌకర్యాలు అందిస్తున్నదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల పట్టణ మోతె రోడ్డు పార్టీ కార్యాలయం లో జగిత్యాల అర్బన్ రూరల్ మండలాలకు చెందిన 42 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 11 లక్షల 70 వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తుంది.జగిత్యాల జిల్లా విద్య వైద్యానికి కేంద్రం గా మారింది.235 కోట్ల తో 400 పడకల నూతన ఆసుపత్రి పనులు జరుగుతున్నాయి.334 మంది వైద్య పోస్టులు మంజూరు అయ్యాయి.170 మంది కి పోస్టింగ్ లు వచ్చాయి..135 మంది విధుల్లో పని చేస్తున్నారు.ఒకప్పుడు 15 మంది వైద్యులు మాత్రమే ఉన్నారు.365 మంది పారామెడికల్ స్టాఫ్ పోస్టులు కూడా మంజూరు అయ్యాయి.ప్రైవేట్ ఆసుపత్రులలో 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ కూడా వర్తింప చేయటానికి నిర్ణయం తీసుకున్నారు. పేద ప్రజ లకు



నాణ్యమైన వైద్యం అందించాలని ప్రభుత్వం కృషి చేస్తోందని అ న్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి పేదలకు చాలా ఉపయోగం. జగిత్యాల నియోజకవర్గం లో 14 పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసుకున్నాం..మారు మూల ప్రాంతాల్లో సైతం నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయి. జిల్లాలో అత్యధిక పల్లె దవాఖానలు జగిత్యాలకు మంజూరు అయ్యాయి.మెడికల్ కాలేజీ తో మల్టీ స్పెసిలిటీ సేవలు కూడా అందుతాయి అన్నారు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ అందిస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లారెడ్డి కట్ట రాజేందర్ బొలిశెట్టి గంగారెడ్డి గోడిసెల గంగాధర్ మహేష్ చెరుకు జాన్ మల్లేశం ప్రకాష్ సర్పంచులు ,ఉప సర్పంచులు ,మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరేందుకు నిరంతరం శ్రమించాలి

**-కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

పిఎం పోషణ్ తనిఖీ లో భాగంగా శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జగిత్యాల పట్టణంలోని కస్తూర్బా గాంధీ (బాలికల) విద్యాలయం (కేజీబీవీ) ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనంలో విద్యార్థులకు అందిస్తున్న కామన్ మెనూ ప్రకారం వండుతున్న ఆహారాన్ని పరిశీలించారు. వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు తదితర అంశాలను సమీక్షించారు. స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు మరియు ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.అనంతరం పదవ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తూ, పదో



తరగతి విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం తీసుకుంటున్న ప్రణాళికలపై అక్కడి స్పెషల్ ఆఫీసర్లు మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేక తరగతులు, రివిజన్ ప్లాన్, మోడల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.మెస్ కమిటీ వ్యవహారాలపై వివరాలు తెలుసుకుని, కమిటీ సమావేశాలు నియమితంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న అన్ని వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, తహసీల్దార్ రామ్మోహన్, కెజిబివి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

### పుట్ట బంగారం కోసం
## తరలి వెళ్లిన స్వామివార్లు

**-పూజా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి,ప్రభాతవార్త.**



ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, అందులో భాగంగా శుక్రవారం సాయంత్రం వేళలో పుట్ట బంగారం కోసం స్వామి వార్లను ఊరేగింపుగా తీసుకువెళ్లారు.దేవాలయం నుండి శ్రీ యోగ,ఉగ్ర లక్ష్మీ న్నరసింహస్వామి వార్లతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకువెళ్లారు. లక్ష్మీ నరసింహ స్వామివార్లను చింతామణి చెరువు సమీపం వద్దకు తీసుకువెళ్లగా, అంతకుముందే ఏర్పాటు చేసిన వేదికపై ఆశీనులను చేశారు. అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను టిటిడి కళ్యాణమండపం సమీపానికి తీసుకెళ్లారు.లక్ష్మీ నరసింహ స్వామి వార్లకు అర్చకులు,వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి కళ్యాణం కోసం పుట్ట బంగారాన్ని సేకరించారు. రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం స్వామివార్ల ఉత్సవ మూర్తులను తిరిగి దేవాలయానికి తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, ఈవో శ్రీనివాస్, దేవస్థానం పాలక మండలి సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య కార్మికులకు ఉపాధి కల్పించేందుకు పథకాలు

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-మంచినీటి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం ప్రారంభం**

**వేములవాడ, ప్రభాతవార్త:**



మత్స్య కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోయినపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామంలో రూ.8లక్షల 91వేలతో మంచినీటి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, శుక్రవారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ శ్రీనివాస్, ఎన్ఎఫ్‌డిబి సీనియర్ ఎగిజక్యూటీవ్ డైరెక్టర్ ఎస్.కన్నప్ప, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎస్సీ మురుగన్, జిల్లా మత్స్య అధికారి సౌజన్యతో కలిసి ప్రారంభించారు. నర్సింగాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి అందించారు. అనంతరం చేప పిల్లల పెంపకం చేసే యూనిట్‌ను ప్రారంభించారు. చేప పిల్లల ఉత్పత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు చేప పిల్లలకు వేసే దాణా, మందులు, చేపల వేటలో వినియోగించే వలలు, పరికరాలు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం ప్రెసిడెంట్ చొప్పరి రాంచంద్రం, అధికారులు ప్రకాష్ ముత్తు, సునీల్ కుమార్, విద్యా సాగర్ రెడ్డి, రామచంద్రన్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## బడ్జెట్లో కేజీబీవీలకు నిధుల ఎక్కువ కేటాయించాలి

ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు. ఎస్.ఎల్ పద్మ, ఎం.సుధాకర్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రాష్ట్ర బడ్జెట్లో కేజీబీవీలకు నిధుల కేటాయింపు పెంచి, నాన్ టీచింగ్, వర్కర్లకు వేతనాలు పెంచాలని, వారి ఇద్దరి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (టీయుసీఐ) రాష్ట్ర కమిటీగా మహాత్మ జ్యోతిబాపూలే ప్రజాభవన్ లో మరియు ఎస్.ఎస్.ఏ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ (ఎస్పిడి) కి వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ ష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఎల్ పద్మ, ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ ఈసారి ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్లో కేజీబీవీలకు నిధుల కేటాయింపు పెంచి, నాన్ టీచింగ్ సిబ్బందికి 24 వేల నుండి 32వేలు, వర్కర్లకు నెలకు 19వేలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మహిళలపై వివక్షతను రూపుమాపడమే మా లక్ష్యం అంటూ, సాధికారత కావాలని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేజీబీవీల్లో పనిచేస్తున్న మహిళలపై తీవ్ర వివక్షను ప్రదర్శిస్తున్నాయన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్, వర్కర్లకు ఇతర శాఖల రెసిడెన్షియల్ సిబ్బంది కంటే, ఆంధ్రప్రదేశ్ కేజీబీవీ సిబ్బంది కంటే కూడా అతి తక్కువ వేతనాలిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వివక్షను ప్రదర్శిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. అరుణ్ కుమార్ అరుణ, హేమలత, సుమలత, సునీత, అలివేలు, లక్ష్మి, వీరమని, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## పసికందు మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

నాగర్‌కర్నూల్ జిల్లా, కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర వేళ రజక కుటుంబంపై జరిగిన దాడిని నిరసిస్తూ జగిత్యాల పట్టణంలో రజక సంఘాలు భారీ ఆందోళన చేపట్టాయి. కేవలం కుల వివక్షతో రెండు నెలల పసిబిడ్డను కాలితో తన్ని చంపడం అత్యంత పాశవికమని, ఇది సభ్య సమాజం తలవంచుకోవాల్సిన ఘటన అని నాయకులు మండిపడ్డారు. ఆలయ ప్రవేశం విషయంలో అగ్రకుల అహంకారంతో ట్రస్టీ సభ్యులు ప్రవర్తించిన తీరుపై పట్టణ రజక సోదరులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కన్నబిడ్డను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పసిబిడ్డ మరణానికి కారణమైన నిందితులపై హత్య కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలన్నారుఈ నిరసన కార్యక్రమంలో జగిత్యాల పట్టణ రజక సంఘం నేతలు గుండారపు రవీందర్, బోరగాళ్ల రాజేశ్వర్, మరిపెల్లి నారాయణ, బండపెల్లి లింగయ్య, బండపెల్లి ఎల్లయ్య, బండపెల్లి శ్రీనివాస్, బోరగాళ్ల శ్రీధర్, బోరగాళ్ల రాజేందర్, పోచంపల్లి మల్లేష్, గుండారపు విజయ్, మరిపెల్లి హన్మాండ్లు, బోరగాళ్ల రవి, మరిపెల్లి శివ, బోరగాళ్ల గంగాధర్, సట్ట శంకర్, సట్ట రవీందర్, ఇతర రజక సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు

మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని జగిత్యాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మజీదులకు గౌరవ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ గల ద్వారా డస్ట్‌బిన్స్ మరియు బ్లీచింగ్ పౌడర్ పంపిణీ చెయడమైనది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ రంజాన్ మాసము సందర్భముగా రంజాన్ రోజున ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాంతి, సామరస్య వాతావరణంలో ప్రార్థనలు నిర్వహించేందుకు పురపాలక సంఘం ఆద్వర్యములో ఏర్పాట్లు చేస్తున్నామని, అన్ని మాజిద్ ల వద్ద ప్రతేక పారిశుధ్య చర్యలు విస్తృతంగా చేపడుతున్నామని, ముస్లిం సోదరి, సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిరకముల చర్యలు తీసుకుంటున్నమని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చేర్మెన్ జీనత్ పర్వీన్ మునిరోద్దిన్ , మున్సిపల్ కమిషనర్ హెచ్‌ఎం. స్పందన కౌన్సిలర్లు అనీస్ ఖుతిజా అహ్మద్, దుమలా రాజ్ కుమార్, అధికారులు, డి వై, ఇ ఇ ఇంజినీర్ ఆనంద్, ఎ ఇ అనిల్, కార్యాలయ సిబ్బంది, మజీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సఖి వన్ స్టాప్ సెంటర్,దాడిలో గాయపడ్డ యువకుడు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

సఖి వన్ స్టాప్ సెంటర్, జగిత్యాల న ఒక సంఘటన చోటు చేసుకుంది. పి. సౌమ్య (23 సంవత్సరాలు), తండ్రి పేరు తిరుపతి, చెర్లబూత్కూర్ గ్రామం, కరీంనగర్ జిల్లా నివాసి, అవివాహిత. ఆమెకు ఎ. అనిల్ (29 సంవత్సరాలు), తండ్రి పేరు రాజేశం, లంబాడీ పల్లి గ్రామం, మల్లియాల్ మండలం, జగిత్యాల జిల్లా నివాసితో సంబంధం ఉంది. ఎ. అనిల్ ఇప్పటికే వివాహితుడు కాగా, ఆయనకు ఒక కుమార్తె ఉంది. మల్లియాల్ పోలీస్ స్టేషన్ నుండి 24 న సూచించబడిన కేసు ఆధారంగా, శ్రీమతి సౌమ్య శ్రీని ఆశ్రయం, కౌన్సెలింగ్ మరియు ఇతర సహాయ సేవల కోసం సఖి వన్ స్టాప్ సెంటర్, జగిత్యాల లో చేర్చడం జరిగింది. శుక్రవారం సాయంత్రం సుమారు 5:50 గంటలకు, ఇరు పక్షాల కుటుంబ సభ్యులు సఖి వన్ స్టాప్ సెంటర్ వద్దకు వచ్చి, వారి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఎ. అనిల్‌పై కత్తితో దాడి జరిగింది. సఖి స్టాప్ సమాచారం ప్రకారం, ఎ. అనిల్ ప్రస్తుతం ప్రమాదం నుండి బయటపడ్డారు. సౌమ్య శ్రీ ప్రస్తుతం సఖి వన్ స్టాప్ సెంటర్, జగిత్యాల లో సురక్షిత రక్షణలో ఉన్నారు.

## రుద్రంగిలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు ఎస్పీ చంద్రయ్య

**రుద్రంగి ప్రభాత వార్త :**



రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను శక్రవారం అదనపు ఎస్పీచంద్రయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాస్తున్నారని తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, కళాశాప్రిన్సిపాల్ భార్గవి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం

చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు

**రుద్రంగి ప్రభాత వార్త :**



రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యమని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలో ఆరైవ్ అలైవ్‌కార్యక్రమంలో భాగంగా రుద్రంగి పోలీస్ ఆధ్వర్యంలో యువకులకు రోడ్డు ప్రమాదాల నివారణపై చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రజల్లో, యువకుల్లో రోడ్డు భద్రతపైఅవగాహన తప్పనిసరిగా పెరగాలన్నారు. మద్యం తాగి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సిగ్నల్ జపింగ్ వంటి నిర్లక్ష్య చర్యలే రోడ్డుప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. గత సంవత్సరంలో రుద్రంగి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కంటె రాములు కొడుకు కంటె రెడ్డి తతండ్రి అకాల మృతితో కుటుంబానికి ఏ విధంగా నష్టం జరిగిందో యువకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్‌గ్రామశాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, ఎఎస్ఐ గంగారాజు, పోలీస్ సిబ్బంది, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కీలక పాత్రను పోషించాలి

**గీసుగొండ ప్రభాతవార్త.**

స్థానిక సంస్థల బలోపేతమే ధ్యేయంగా, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ప్రభుత్వం, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిందని గీసుగొండ ఎంపీడీఓ క్రిష్ణ వేణి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమములో పాల్గొని హాజరైన వార్డు సభ్యులకు ధ్రువీకరణ పత్రాలను అందచేశారు.

## గల్ఫ్ మృతుల కుటుంబాల దీనస్థితిపై అధ్యయనం

లక్ష్మణచందాలో ఢిల్లీ జర్నలిస్ట్ పూనమ్ అగర్వాల్ పర్యటన





**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

లక్ష్మణచందా గల్ఫ్ దేశాలలో ఉపాధి కోసం వెళ్లి ఆకస్మికంగా మరణిస్తున్న కార్మికుల కుటుంబాల పరిస్థితులను, వారు ఎదుర్కొంటున్న సవాళ్లను జాతీయ స్థాయిలో వెలుగులోకి తెచ్చేందుకు ఢిల్లీకి చెందిన ప్రముఖ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ పూనమ్ అగర్వాల్ శుక్రవారం నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండల కేంద్రంలో పర్యటించారు. గత ఐదు నెలల క్రితం దుబాయ్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన బీమా రమేష్ నివాసానికి ఆమె వెళ్లారు. ఈ సందర్భంగా రమేష్ భార్య మరియు తల్లిదండ్రులను కలిసి వారిని పరామర్శించారు. రమేష్ మరణానికి గల కారణాలు, మరణించిన తర్వాత మృతదేహం స్వదేశానికి రావడానికి ఎన్ని రోజులు పట్టింది, ప్రభుత్వం నుండి ఏవైనా ఆర్థిక సాయం అందిందా వంటి వివరాలను ఆమె ఆరా తీశారు. గల్ఫ్ దేశాల్లో భారతీయులు మరణించినప్పుడు ఎదురయ్యే ఇబ్బందులను అధ్యయనం చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఎన్నారై అడ్వైజర్ కమిటీ సభ్యులు స్వదేశ్ పరికిపండ్ల, నిర్మల్ మార్కెట్ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి ఒస రాజేశ్వర్, జిల్లా కిసాన్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అట్ల పోతరెడ్డి, బిక్కూర్ రాజు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మూడవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**

జగిత్యాల జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు 30 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరిగింది. జనరల్ కోర్సులకు సంబంధించి 6750 విద్యార్థులకు గాను 6614 విద్యార్థులు హాజరు కాగా 136 మరియు ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 1142 విద్యార్థులకు గాను 1057 హాజరు కాగా 85 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తంగా 97.19!! విద్యార్థులు పరీక్షలు రాశారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత రాయికల్ లోని ప్రణతి జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి ఏర్పాట్లను మరియు పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. మరియు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ స్పెషల్ అబ్జర్వర్ కూడా జిల్లాలో ఆరు సెంటర్లను పరిశీలించారు. జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని , విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడి కి లోనవుతున్నవారు టెలి మానస్ సహాయ కేంద్రం నెంబర్ 14416 కి ఫోన్ చేసిమానసిక వైద్యుల సహాయం పొందగలరని జిల్లా పరీక్షల కన్వీనర్ బి. నారాయణ తెలిపారు.

## కోదండ రాముని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ సోమిండ్ల వాణి శ్రీనివాస్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ శుక్రవారంపట్టణంలోని కోదండ రామాలయంలో దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు చైర్ పర్సన్ కి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జగిత్యాల పట్టణ ప్రజల ఆయురారోగ్యాలు, శాంతి, సమృద్ధి మరియు పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ దేవుని దయతో పట్టణ ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ప్రశాంత్ రావు గంగలక్ష్మి రాజ్ కుమార్ భక్తులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## డీలర్లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

బత్తుల రమేష్ బాబు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల సమయంలో రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం సిరి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలర్లకు రూ.5వేల గౌరవ వేతనం చెల్లించాలని, పదేళ్ల బకాయిలను వెంటనే ఖాతాల్లో జమ చేయాలని కోరారు. రేషన్ షాపులను మినీ సూపర్ మార్కెట్లుగా మార్చాలని, డీలర్లకు హెల్త్ కార్డులు మంజూరు చేయడంతో పాటు కరోనాతో మరణించిన డీలర్ల కుటుంబాలకు రూ.20 లక్షల పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతకుముందు జిల్లా నూతన అధ్యక్షుడిగా మద్దెల నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా దొంకెన తిరుపతిగౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డిమల్ల హన్మాండ్లు, ఊక శేఖరరావు, చంద్రశేఖర్, పులిమామిడి లక్ష్మినారాయణ, కిరణ్ కుమార్ రెడ్డి, చిలగాని మోహన్, పోతరాజు రమేష్, భానుచందర్ రావు, వెంకన్న, భాస్కర్ రెడ్డి, సందీప్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## పసిబిడ్డ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

తెలంగాణ ప్రజా ఫ్రంట్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో అగ్రవర్ణాల కుల దురహంకారానికి రజక కుటుంబానికి చెందిన రెండేళ్ల పసికందు బలికావడం అత్యంత హేయమైన చర్య అని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం తీవ్రంగా ఖండించారు. కేవలం వంద రూపాయల టికెట్ విషయంలో జరిగిన వివాదంలో అగ్రవర్ణ వ్యక్తులు బీసీ కుటుంబంపై దాడి చేసి, చిన్నారిని కాళ్లతో తొక్కడం వల్లే పసికందు ప్రాణాలు కోల్పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి ఘోరం జరిగినా పోలీసులు బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి, వారిపైనే అక్రమ కేసులు నమోదు చేయడం పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. తక్షణమే నిందితులపై హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, ఈ ఘటనపై హైకోర్టు జుడిషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బాధితులకు 50 లక్షల ఎక్స్‌గ్రేషియో చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు కే. రాజు, బి. సుధాకర్, కే. అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## మంథని జేఎన్టీయూ లోసాంకేతిక పండుగ ఆవిష్కృత్ పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి ప్రభాతవార్త

మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో మార్చి 6, 7 తేదీలలో జరిగే సాంకేతిక పండుగ ఆవిష్కృత్ 2026 పోస్టర్ ను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ ఆవిష్కరించారు. జూన్ 6న టెక్నికల్ ఫెస్ట్ లో భాగంగా టెక్నికల్, నాన్ టెక్నికల్ ఈవెంట్స్ నిర్వహించనున్నారు. 7న సాంస్కృతిక కార్యక్రమాలు, కళాశాల వార్షికోత్సవం జరుగుతుంది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఫ్లాష్మాబ్, మ్యూజిక్, డ్యాన్సు, డ్రామా, పోయెట్రీ కార్యక్రమాలు ఉంటాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, పరిపాలనాధికారి సుమన్, విద్యార్థి సమన్వయకర్తలు పి. సాయిచరణ్, వి అరవింద్, జె సాయిచరణ్, బి అజయ్, ఎల్ నరేందర్, డి భరత్, జె వర్షిత, ఎం నాగమల్లిక, కె. సమత, కె గాయత్రి, ఎ అను, సిహెచ్ సాత్విక, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనగామ ప్రధాన రోడ్డుకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి

స్వాగత కమాన్ పరిధి పెంచాలని సిపిఐ డిమాండ్

గోదావరి ఖని,ప్రభాత వార్త;



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామ ప్రధాన రోడ్డుకు సెంట్రల్ లైటింగ్ సౌకర్యం కల్పించాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తొడుపునూరి రమేశ్ కుమార్ డిమాండ్ చేశారు. రోడ్డు వెడల్పు పెరిగిన నేపథ్యంలో స్వాగత కమాన్‌ను రోడ్డు లెవెల్‌కు అనుగుణంగా పరిధి పెంచాలని కోరారు. శుక్రవారం జనగామ ప్రధాన రోడ్డులోని స్వాగత కమాన్ వద్ద స్థానికులతో కలిసి రోడ్డు పరిస్థితిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో శిథిలావస్థలో ఉన్న ప్రధాన రోడ్డును ప్రభావిత డివిజన్ పేరుతో సి.ఎస్.ఆర్ నిధులతో కొత్తగా నిర్మించి పూర్తి చేసినందుకు సింగరేణి యాజమాన్యానికి జనగామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయినప్పటికీ రాత్రిపూట లైటింగ్ సౌకర్యం లేక వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గురువారం రాత్రి లారీ, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా వస్తుండగా చీకటి, అధిక వేగం కారణంగా తృటిలో ప్రమాదం తప్పిందని స్థానికులు వివరించారని తెలిపారు. అందువల్ల ప్రమాదాల నివారణ కోసం వెంటనే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, అలాగే రోడ్డు విస్తరణకు అనుగుణంగా స్వాగత కమాన్ పరిమాణాన్ని పెంచాలని కార్పొరేషన్ మరియు సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ డివిజన్ నాయకులు గుండబోయిన పృథ్వీరాజ్, గోలివాడ రాజబాబు, డాక్టర్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

ఎంపీడీవో శైలజ రాణి

రామగిరి ప్రభాత వార్త



గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని రామగిరి ఎంపీడీవో బద్రి శైలజ రాణి అన్నారు. ఈ నెల 23వ తేదీ నుంచి ఐదురోజులపాటు రత్నాపూర్ రైతు వేదికలో నిర్వహిస్తున్న మండలంలోని 15 గ్రామపంచాయతీల వార్డ్ సభ్యుల శిక్షణా కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా పూర్తయ్యిందని ఎంపిడివో శైలజ రాణి తెలిపారు. గ్రామ పంచాయతీలలో పారదర్శక పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల సమర్థ నిర్వహణ లక్ష్యంగా ఈ శిక్షణను ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వార్డ్ సభ్యులకు సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. స్థానిక సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన వంటి అంశాలపై సభ్యులకు విస్తృతంగా అవగాహన కల్పించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సమ్మిరెడ్డి టీఓటీ లు ఎం. వేణుగోపాల్, బి. రాజేందర్, ఎ. రామ్మోహన్, బి. ప్రసాద్, సూపరింటెండెంట్ దేవరకొండ ఉమేష్ , అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీల ఉప సర్పంచ్‌లు, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి

ఎంపీడీవో శైలజ రాణి

రామగిరి ప్రభాత వార్త:

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీవో బద్రి శైలజ రాణి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారంరామగిరి మండలం పన్నూరు గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న భోజనం, వంటగది, టాయిలెట్స్ , స్టోర్ రూమ్, స్టాక్ రిజిస్టర్ లను, పరిశీలించారు. అలాగే కిచెన్ మరియు డైనింగ్ హాల్ సంబంధించి మరమ్మత్తు పనులను పరిశీలించారు విద్యార్థులకు పెడుతున్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని సిబ్బందికి సూచించారు.

## సురక్షిత ప్రయాణం.. డ్రైవర్ల బాధ్యత

రామగుండం పోలీస్ కమీషనరేట్ 'అరైవ్-అలైవ్' అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాద రహిత సమాజమే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 'అరైవ్-అలైవ్' రెండో విడత కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల వ్యాప్తంగా ఆటో, వ్యాన్, టాక్సీ మరియు లారీ డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీసీపీలు, ఏసీపీలు, సీఐలు స్వయంగా పాల్గొని డ్రైవర్లకు రహదారి భద్రతపై దిశానిర్దేశం చేశారు. వాహన చోదకులు తప్పనిసరిగా డిఫెన్సివ్ డ్రైవింగ్ విధానాన్ని పాటించాలని, ముఖ్యంగా కంటి చూపులో లోపాలు ఉన్నవారు తక్షణమే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కలర్ బ్లైండ్ మరియు దృష్టి లోపాల వల్ల సిగ్నల్స్ గుర్తించడంలో ఇబ్బందులు ఎదురై ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, సుమారు 300 మంది డ్రైవర్లకు నిపుణులైన వైద్యులచే పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకం, అతివేగం, మద్యం సేవించడం వంటివి ప్రాణాంతకమని హెచ్చరిస్తూ.. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం బాధ్యతగా గుర్తించాలని అధికారులు కోరారు. వాహన పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని, అలసటగా ఉన్నప్పుడు విశ్రాంతి తీసుకోవాలని సూచిస్తూ, ఈ కార్యక్రమం ద్వారా రహదారి భద్రతను మరింత బలోపేతం చేస్తున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు.

## డ్రైవర్ల కంటిచూపు భద్రతకే అత్యంత ప్రాధాన్యం

రామగుండం సీపీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త:

రోడ్డు భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా పోలీస్ డ్రైవర్ల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. 'అరైవ్-అలైవ్' రెండో విడతలో భాగంగా లయన్స్ క్లబ్ సహకారంతో కమీషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కంటి వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. డ్రైవర్లకు స్పష్టమైన చూపు ఉంటేనే ట్రాఫిక్ నిబంధనలను, ప్రమాదాలను గుర్తించి వాహనాలను సురక్షితంగా నడపగలరని పేర్కొన్నారు. శిబిరంలో పరీక్షలు పూర్తి చేసుకున్న సిబ్బందికి ఆయన స్వయంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, డాక్టర్ దుర్గ ప్రసాద్, ఆర్ఐలు శేఖర్, పెద్దన్న, మల్లేశం, వింగ్స్ ఇన్స్పెక్టర్లు బాబురావు, రమేష్ బాబు, శ్రీనివాస్, భీమేష్, సీసీలు హరీష్, రాజేందర్, లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ మల్లికార్జున్, జోన్ చైర్మన్ రాజేందర్, సీనియర్ సభ్యుడు రవీందర్ చారి తదితరులు పాల్గొన్నారు. సిబ్బంది సంక్షేమం కోసం ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు.

## జేఎన్టీయూలో రసవత్తరంగా సాగిన " బీ" జోన్ క్రికెట్ పోటీలు

రామగిరి ప్రభాతవార్త:

మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న" బి" జోన్ క్రికెట్ పోటీలు రెండవ రోజు రసవత్తరంగా సాగాయి. క్రికెటర్ల కేరింతలు, అరుపులు, చప్పట్ల మధ్య పోటీలు ఆసక్తికరంగా సాగాయి. కొత్తగూడెంకు చెందిన అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాల ఆడిన రెండు మ్యాచ్లు నెగ్గి సెమిఫైనలు అర్హత సాధించింది. శుక్రవారం రోజున వరంగల్ కు చెందిన బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, కొత్తగూడెంకు చెందిన అకిట్స్ ఇంజనీరింగ్ కళాశాల మధ్య జరిగిన మ్యాచ్లో అకిట్స్ గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన బిట్స్ 119 పరుగులు చేయగా అకిట్స్ 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మణికంఠ 44, హాలేశ్ 37, తిరుమల్ రావు 28 పరుగులు చేయగా హాలేశ్ 3, నవీన్, రాకేశ్ చెరో రెండు వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ హాలేశ్ కు దక్కింది. రెండవ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన బిట్స్ 20 ఓవర్లలో 218 భారీ స్కోర్ సాధించింది. పెద్దపల్లి ట్రినిటి కేవలం 48 పరుగులు చేసి ఓడిపోయింది. లల్లు పటేల్ 63, బన్నీ 38, శరత్ 32 పరుగులు చేయగా మణికంఠ 3, లల్లు పటేల్ 2 వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా లల్లు పటేల్ ఎంపికయ్యారు. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్లో పెద్దపల్లి ట్రినిటి మొదట బ్యాటింగ్ చేసి33 పరుగులే చేసింది. విఘ్నేష్ హ్యాట్రిక్తో సహా 4 వికెట్లు తీయగా, నవీన్ 3 వికెట్లు తీశారు. అకిట్స్ కేవలం 5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా విఘ్నేష్ ఎంపికయ్యారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్లను సింగరేణి సంస్థ ఆర్ జి 3 ఏరియా పర్యావరణాధికారి రాజిరెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి సునీల్ కుమార్, అంపైర్లు ఫణీంద్ర, నిఖిల్, క్రీడాకారులు పాల్గొన్నారు.



# పండితాపురం లో వైభవంగా కళ్యాణ మహోత్సవం

**శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామికి ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతుల పూజలు**

**సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికిన వేద పండితులు,**

**భక్తులు, గ్రామస్తులు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

**భక్తులతో కిటకిటలాడిన ఆలయం**

**భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు**



కామేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచా యతీ పరిధిలోని పండితాపురం గ్రామం లో శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణోత్స వం శుక్రవారం పండితాపురం, కొమ్మినేపల్లి, కొండాయి గూడెం గ్రామాల భక్తులు ఉత్స వ కమిటీ ఆధ్వర్యంలో మహోత్స వ వేడుకల్లో భాగం గా పండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించారు. వేద పండితులు సాంప్ర దాయబద్ధంగా పూజలు, అభిషేకాలు ని ర్వహించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య లక్ష్మీ ్మ దంపతులు మహోత్స వంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులకు సర్పంచ్ ధారావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికా ర్జున్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లి బాబు యాదవ్, మద్దినేని రమేష్ బాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిం జల నరసింహారెడ్డి, ధనియాకుల హను మంతరావు, తోటకూరి శివయ్య, షేక్ ఫత్తే మహమ్మద్, గుజ్జర్లపూడి రాంబాబు, తోటకూరి భద్రయ్య, భక్తులు, గ్రామస్తులు, ఉత్స వ కమిటీ సభ్యులు సాంప్రదాయ బద్ధంగా మేళ్ల తాళాలతో అపూర్వ స్వాగ తం పలికారు. కళ్యాణ మహోత్స వాన్ని కలిసికట్టుగా జరుపుకోవడం ఆనందదా యకం అన్నారు. ఎటువంటి అవాంఛనీ య సంఘటనలు చోటు చేసుకోకుండా సింగరేణి సి ఐ ఎన్. సాగర్, స్థానిక ఎస్సై పి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కళ్యాణోత్స వ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్య దర్శి జి. శంకర్, ఏవో బి. తారా దేవి, ఏ ఈ ఓ భాస్కర్, హెల్త్ సూపర్వైజర్ నరేందర్ నాయక్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసి డెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దొడ్ల వేణు, దుండిగల శబరినాథ్, అంబడిపూడి శ్రీనివాసరావు, అంబడిపూడి వెంకటేశ్వ ర్లు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్ల య్య, నాగండ్ల జగ్గయ్య, పాటిబండ్ల ప్రసాద్, బాదావత్ నాగరాజు, శీలం పుల్ల య్య, మేకపోతుల మహేష్, కొమ్మినేని శ్రీనివాసరావు, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, గుగులోతు చింటూ, ఆలోత్ శివ, అరెం రవి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్ నిర్వాసితులకు అండగా ఎమ్మెల్యే

గంగాధర, ప్రభాత వార్త :



గంగాధర మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్ ను పూర్తి చేసి, భూ నిర్వాసితులకు పరిహారం అందజేయడంలో తనకున్న చిత్తశుద్ధిని మరోసారి చాటుకున్నారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నారాయణపూర్ రిజర్వాయర్ భూ సేకరణ చేసి, నిర్వాసితులకు పరిహారం అందజేయడానికి నిర్విరామంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా నారాయణపూర్ భూ నిర్వాసితులకు పరిహారం అందజేయడానికి ఇప్పటికే ప్రభుత్వం నుండి రూ. 23.50 కోట్లను మంజూరీ చేయించారు. శుక్రవారం రోజున రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని హైదరాబాదులోని తన నివాసంలో కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నారాయణపూర్ రిజర్వాయర్ పరిహారం కోసం మరో రూ. 20 కోట్లు మంజూరు చేయాలని కోరారు. పరిహారం మంజూరుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం, పాలకులు నారాయణపూర్ ముంపు బాధితులను పట్టించుకోలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నారాయణపూర్ నిర్వాసితులకు న్యాయం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నిర్వాసితులకు పరిహారం చెల్లించడానికి రూ. 23.50 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మరో రూ. 20 కోట్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకొని వారికి న్యాయం చేస్తామని తెలిపారు. కాగా పరిహారం మంజూరుకు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే సత్యం కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మన్నేపల్లి నరసింహారావు

**యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.నాగేశ్వరరావు**

కామేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెంది న ఉపాధ్యాయుడు మన్నేపల్లి నరసింహా రావు బాధ్యతాయుతంగా సమర్థవంతం గా విధులు నిర్వహించి వృత్తికే వన్నెతెచ్చా రని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి రాందాస్, మాజీ ప్రధాన కార్యదర్శి వీరబాబు, డీసీఈబీ కార్యదర్శి కే. వెంకటేశ్వర్లు అన్నారు. నరసింహారావు ఉద్యోగ విరమణను పుర స్కరించుకొని శుక్రవారం పాఠశాలలో నిర్వ హించిన సన్మాన మహోత్స వ కార్యక్రమం లో వారు పాల్గొని ప్రసంగించారు. విద్యాభి వృద్ధికి, ఉత్తమ ఫలితాల సాధనకు చేసిన కృషిని ప్రశంసించారు. యుటిఎఫ్ లో క్రియాశీలక పాత్రను పోషించి ఉపా ధ్యాయుల సమస్యల పరిష్కారానికై శక్తి వంచన లేకుండా కృషిచేసి స్ఫూర్తిదాయ కంగా నిలిచారని అన్నారు. వారి సేవలను కొనియాడుతూ శాలువా కప్పి నరసింహా రావు దంపతులను ఘనంగా సత్కరించా రు. ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయు లు, ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బెనిఫిట్స్ ను జాప్యం చేయకుండా అంద జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యు టిఎఫ్ మాజీ అధ్యక్షులు జీవి నాగమల్లేశ్వ రరావు, మండల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేశ్వర్లు, పిఆర్టియు మండల అధ్యక్షు లు పి. రాములు, కార్యదర్శి ఎన్. వెంకన్న, టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. వెంకటే శ్వర్లు, ఉపాధ్యాయులు దేవేందర్, జక్కం పూడి కృష్ణ, శేషయ్య, పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు పి. జ్యోతి, జిల్లా సైన్స్ ఆఫీస ర్ రచ్చ శ్రీనివాస్, బి. రవికుమార్, శ్రీనివాస్ రెడ్డి, జె. రామా ప్రభ, అరుణ, భవాని, ఎం. సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థు లు, పాఠశాల సిబ్బంది తదితరులు పా ల్గొని నరసింహారావు దంపతులను సన్మా నించి వారి సేవలను ప్రశంసించడం జరిగింది.



## లంబాడి పెళ్లిలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న బండి సంజయ్

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలం లంబాడి పల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ద్వితీయ వార్షిక ఉత్స వాలు, స్వామివారి కల్యాణ మహోత్స వాలలో శుక్రవారం రాత్రి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన శ్రీ స్వామి వారలకు దర్శించుకున్నారు, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, కాగా, ఆలయంలో ఉత్స వాలలో భాగంగా ఉదయం యాగశాల ప్రవేశం, ధ్వజ కుంభారాధన, అగ్ని ప్రతిష్ట, మూలమంత్ర హోమం, ధ్వజారోహం, నిత్య పూర్ణాహుతి, గరుడ బలి, మహనివేదన, మంగళ శాసనం, తీర్థ ప్రసాదం, అన్న ప్రసాదాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు,

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ చేసిన మద్దులపల్లి సర్పంచ్

మహాదేవపూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత పదిమంది లబ్ధిదారులకు కాపీలు అందజేశారు. లబ్ధిదారుల కృతజ్ఞతలు...లబ్ధిదారులు తమకు ఇళ్లు మంజూరు చేసినందుకు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు మరో అడుగుగా మారింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు, కార్యదర్శి స్వాతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కల్వకోటలో కాంప్లెక్స్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహణ

మేడిపల్లి, ప్రభాతవార్త:

మేడిపల్లి మండలంలోని కల్వకోట కాంప్లెక్స్ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఎ. లక్ష్మీ ్మనర్స య్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు త్రిలోచన్ రెడ్డి, మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా 100 మీటర్ల పరుగుపందెం, 50 మీటర్ల హార్డిల్స్ రేస్, జిగ్‌జాగ్ రన్నింగ్, ఖబడ్డీ, మ్యూజికల్ చైర్ తదితర పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రతి పోటీలో క్రమశిక్షణ, సమయపాలన, క్రీడాస్ఫూర్తి స్పష్టంగా కనిపించాయి. అనంతరం మండల విద్యాశాఖాధికారి లక్ష్మీ ్మనర్స య్య మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు కీలకమని, క్రీడలు శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా నాయకత్వ లక్షణాలు, సహనశక్తి, సమన్వయం, జట్టు భావన పెంపొందిస్తాయన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.



# కారు ను ఢీకొట్టిన బస్

ముస్తాబాద్ ప్రభాత వార్త.



..గూడెం గ్రామ మూల మలుపు వద్ద అవునూర్ వెళ్ళే మార్గంలో ఎదురుగా వస్తున్న కారు ను ఆర్టీసీ బస్ ఢీకొనడంతో కారు నుజ్జు నుజ్జు అయింది.కారులో వున్న వారికి స్వల్ప గాయాలు అయ్యాయి.అదే ప్రాంతములో ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగిన మూల మలుపు ను సవరించడం లేదు,అదే మూలన ఇండియన్ ఆయిల్ బంక్ వుండటం వలన భవిష్యత్తులో ఎన్నో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు అంటున్నారు.

# గౌడ సంఘ సభ్యుల సన్నాహక సమావేశం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రములోని రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో శుక్రవారం గౌడ సంఘ సభ్యుల సన్నాహక సమావేశం జరిగింది.స్థానిక ఎన్నికల్లోగెలుపొందిన సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులకు మండల గౌడ సంఘం తరపున సత్కరించడానికి త్వరలో కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఆయా గ్రామాల గౌడ సభ్యులు నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమంలోఆయా గ్రామాల గౌడ సోదరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవలు వేగవంతంగా ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలి

హాలియా (తిరుమలగిరి సాగర్) ఫిబ్రవరి 27,ప్రభాతవార్త



: రెవెన్యూ సేవలు పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన తిరుమలగిరి సాగర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూమి రికార్డులు, పహణీలు, ఆర్ఓఆర్ ఫైళ్లు, మ్యూటేషన్ దరఖాస్తులు, ధరణి భూభారతి నమోదు వివరాలను పరిశీలించారు. తనిఖీ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్ణీత గడువులో సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రికార్డుల నిర్వహణ పద్ధతిపై సూచనలు చేస్తూ, డిజిటల్ నమోదులను సకాలంలో అప్డేట్ చేయాలని చెప్పారు.రెవెన్యూ సేవలు పారదర్శకంగా, వేగవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కార స్థితిని కలెక్టర్ పరిశీలించారు.ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు సమయానికి సేవలు అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తహసీల్దార్ అనీల్ తదితరులు ఉన్నారు.

# పారుతున్న బిక్క వాగురైతుల హర్షం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని అన్న పూర్ణ జలాశయం ద్వారా బిక్క వాగులోకి నీరు ప్రవహిస్తుండ టముతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు,ఉప సర్పంచ్ నాగరాజు శర్మలు శుక్రవారం బిక్క వాగు నీటిలోప్రత్యేక పూజలు చేశారు.వారు మాట్లాడుతూ వేసవిలో కూడా బిక్క వాగు పారుతుండటముతో సాగు నీటికి ఎలాంటి కొరత లేదన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడు సుర్వి శంకరయ్య మరణం బాధాకరం

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మరణం బాధాకరమని గీత పనివారాల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్ అన్నారు. మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన సుర్వి శంకరయ్య అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని గీత పనివారాల సంఘం నాయకులు పరామర్శించి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన గీత కార్మిక సంఘానికి సొసైటీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొగుదాల సత్తయ్య గౌడ్, సుర్వి ముత్యాలు, సుర్వి రాములు, మొగుదాల యాదయ్య,కొండ సత్తయ్య,లక్ష్మయ్య, మొగుదల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ పావని రమేష్ గౌడ్ ను పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ శ్రీనివాస్

చౌటుప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవా

చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మామ మొగుదాల స్వామి గౌడ్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు దోనూరు రాంరెడ్డి లు శుక్రవారం చైర్మన్ ఇంటికి వెళ్లి స్వామి గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చైర్మన్ పావని రమేష్ గౌడ్ దంపతులను, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్, జర్నలిస్టు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, షాది ఖానా చైర్మన్ కరీం, మాజీ చైర్మన్ ఇంతియాజ్ పాషా, మేరు సంఘం మండల నాయకుడు గంగాపురం శ్రీనివాస్, లెక్చరర్ రేఖల వెంకటేశం, నాయకులు తొర్పునూరి నరసింహ, పాండు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటు అభినందనీయం

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:

సొంత నిధులతో హాలియా మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ ప్రశంసించారు. శుక్రవారం హాలియాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఒకటో వార్డులో రెండు లక్షల 50 వేల రూపాయలతో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలు మెటీరియల్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరిని ప్రేరణగా తీసుకొని మిగతా వార్డుల్లో కూడా కౌన్సిలర్లు, గ్రామాల్లో నాయకులు, షాపుల ముందు వ్యాపారస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గౌని రాజా రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఒక కెమెరా ఆధారంగానే హాలియాలో ఇటీవల జరిగిన మర్డర్ చేదించడం జరిగిందని వార్డు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పీ రాజశేఖర్ రాజు, సిఐ సతీష్ రెడ్డి, ఎస్ఐ సాయి ప్రశాంత్, చైర్మన్లు చంద్ర శేఖర్ రెడ్డి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కలెక్టర్ ను కలిసిన పీఎంశ్రీ నోడల్ అధికారి



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను పీఎంశ్రీ నోడల్ అధికారి ప్రవీర్ కుమార్ శుక్రవారం కలిసారు. పీఎం శ్రీ కింద జిల్లాలోని పలు విద్యాలయాల్లో అమలు అవుతున్న కార్యక్రమాలను పీఎంశ్రీ నోడల్ అధికారి, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్, అర్బన్ ఎఫైర్స్ జాయింట్ సెక్రటరీ ప్రవీర్ కుమార్ పరిశీలించేందుకు వచ్చి, కలెక్టర్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మర్యాద పూర్వకంగా కలువగా, పుష్ప గుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా పీఎంశ్రీ కింద అమలు చేస్తున్న కార్యక్రమాలు, వివిధ నిర్మాణ పనులపై చర్చించారు.

# ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించి రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

హాలియా, ప్రభాతవార్త,ఫిబ్రవరి 27:



రోడ్డు ప్రమాదాలను తగ్గించి సురక్షి త ప్రయాణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో హాలియా పట్టణ కేంద్రంలో అరైవ్, అలీవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆటో, బస్సు, లారీ మరియు ఇతర వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం డ్రైవర్ల నిర్లక్ష ్యం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం మరియు చూపు సమస్యలను నిర్లక్ష ్యం చేయడం వలననే జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రివేళల్లో చూపు సమస్యల కారణంగా ప్రమాదాలు అధికమవుతున్నాయని పేర్కొన్నారు. .ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ హాలియా పట్టణ కేంద్రంలో ఇటువంటి ప్రజా ప్రయోజన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, డ్రైవర్లు ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని కోరారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలను ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ సురక్షి త ప్రయాణాన్ని కొనసాగించాలని కోరుతోందని, ఈ ప్రమాదాలను ప్రజల సహకారంతోనే గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, హాలియా సీఐ సతీష్ రెడ్డి, నాగార్జున సాగర్ సీఐ శ్రీను నాయక్, హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్, డిటిఆర్బి రిటైర్డ్ సీఐ అంజయ్య, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, రాజా ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, పిల్లి ఆంజనే యులు ప్రసాద్ నాయ క్ చిట్టిపోలు కరుణాసాగర్ నాయకులు ఎడవెల్లి నరేందర్ రెడ్డి, సాగర్ రెడ్డి, చంద్రారెడ్డి, పోలే డేవిడ్, పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది, లయన్స్ క్లబ్, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులు,ప్రమాదాలకు గురై మృత్యువాత పడిన బాధిత కుటుంబాలు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.